జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా బాధ్యత

# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 280, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -10 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


### ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందన



- బీజాపూర్ లో కాల్పుల మోత
- 31 మంది నక్సల్స్ మృతి... ఇద్దరు జవాన్ల మరణం
- భద్రతా బలగాలకు ఇది అతి పెద్ద విజయం అంటూ అమిత్ షా ట్వీట్

# మోదీ సర్కార్ అద్భుత విజయం..

# మరో చరిత్ర సృష్టించబోతున్న భారత్..!

## 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ రికార్డు

- భారత్ రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లను సాధిస్తుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి
- జూన్ 2025 తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో ఉల్లిపాయ, టమోటా, బంగాళాదుంపల ఉత్పత్తి పెరుగుతుం
- "భారతదేశ చరిత్రలో తొలిసారిగా, మన ఎగుమతులు 800 బిలియన్ డాలర్లను దాటుతాయి"
- దేశీయ కొరత, అధిక డిమాండ్ కారణంగా కొన్ని దిగుమతులు అవసర



వివరాలు 2లో..

న్యూఢిల్లీ : భారతదేశ ఎగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఎగుమతుల్లో చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లను సాధిస్తుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతమన్నారు. ఎగుమతుల పరంగా భారతదేశం చరిత్ర సృష్టించే దిశగా పయనిస్తోంది.

### ఢిల్లీలో బీజేపీ విజయం చరిత్రాత్మకం..

### ప్రతిపక్షహోదా కావాలంటే 10శాతం సీట్లు దక్కాల్సిందే



వివరాలు 2లో..

అమరావతి : కొందరు నాయకులు సంక్షేమం ముసుగులో రాజకీయ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు ఏపీ సీఎం చంద్రబాబు... ఏపీ, ఢిల్లీకి ఈ అంశంలో పలు పోలికలు ఉన్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో బీజేపీ విజయం చరిత్రాత్మకం అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కేజ్రీవాల్ హయాంలోని ఢిల్లీ మోడల్ ఒక ఫెయిల్యూర్ మోడల్‌గా అభివర్ణించారు చంద్రబాబు. మౌలిక వసతుల గురించి పట్టించుకోకుండా ఢిల్లీని చెత్త నగరంగా మార్చేశారన్నారు. ఏపీలోని లిక్కర్ కుంభకోణం ముందు ఢిల్లీ లిక్కర్ స్కామ్ చాలా చిన్నదని అన్నారు చంద్రబాబు. వైసీపీ హయాంలో నాణ్యమైన లిక్కర్ సరఫరా చేయకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ప్యాలెస్‌ల విషయంలోనూ ఏపీ, ఢిల్లీకి పోలికలు ఉన్నాయన్నారు చంద్రబాబు. రుషికొండలో ప్యాలెస్ కట్టుకున్నా.. ఢిల్లీలో శీష్ మహల్ కట్టుకున్నా.. వాటిలోకి అడుగుపెట్టలేకపోయారన్నారు. ఢిల్లీలో ఎన్డీఏ విజయం చరిత్రాత్మకమన్న సీఎం చంద్రబాబు.. వాయు కాలుష్యంతో పాటు.. మిగతా..2లో

## ఢిల్లీ సీఎం పదవికి అతిశీ రాజీనామా



- ఎల్జీకి రాజీనామా లేఖ అందజేసిన ఆప్ నేత
- అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమితో రిజైన్
- కల్కాజీ నుంచి గెలుపొందిన అతిశీ

## రికార్డు ఉష్ణోగ్రతలు - ఎండల పై బిగ్ అప్డేట్, బీ అలర్ట్..!!



న్యూఢిల్లీ : వేసవి ప్రారంభంలోనే ఎండలు పెరుగుతున్నాయి. సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. తాజాగా దేశంలోనే అత్యధికంగా నందిగామలో 37.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అనేక ప్రాంతాల్లో వేడి వాతావరణం కొనసాగుతోంది. పగటి ఉష్ణోగ్రతలు క్రమేణా పెరుగుతున్నాయి. సాధారణం నుంచి రెండు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆకస్మికంగా వస్తున్న మార్పులతో మిగతా..2లో

## ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్.. 31 మంది మావోయిస్టుల మృతి



కొనసాగుతున్న ఎదురుకాల్పులు

బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ సమీపంలో ఘటన

మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

### 42 శాతం బిసి రిజర్వేషన్లకు సానుకూలం



- బిసి సంఘాలు, మేధావుల సూచనలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తాం
- అవి అమలు అయ్యేలా కృషి చేస్తాం
- బిసి సంఘాలు, మేధావులతో మంత్రి పొన్నం
- ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు సమావేశం
- బిసి నేతల అనుమానాలను నివృత్తి చేసిన పొన్నం, కెకె

# చంద్రబాబు, నితీశ్ ను 'ఫిక్స్' చేసిన మోదీ- నెక్స్ట్ టార్గెట్..!!

- పక్కా వ్యూహం ఏపీ ఆర్థిక - రాజకీయ పరిస్థితుల్లో పూర్తి పట్టు
- తమ పైనే మోదీ ప్రభుత్వం మనుగడ ఆధార పడి ఉందని భావిస్తున్న మిత్రపక్షాలను ప్రధాని ఫిక్స్
- మూడో సారి గెలిచినా భాగ స్వామ్య పక్షాల మద్దతు మోదీకి అవసరమైంది
- పెరిగిన మోదీ ఇమేజ్ మరి కొద్ది నెలల్లో బిహార్ లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి
- కూటమిలో నితీశ్, చంద్రబాబు కీలకంగా మారారు



2లో

ఢిల్లీ ఎన్నికల ఫలితాలతో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. మూడో సారి గెలిచినా భాగ స్వామ్య పక్షాల మద్దతు మోదీకి అవసరమైంది. వరుసగా హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ లో గెలుపు తరువాత మోదీ లెక్కలు మారుతున్నాయి. ఇండియా కూటమి పైన గురి పెట్టారు. కాంగ్రెస్ కూటమి మిత్రులను మోసం చేస్తోందని మిగతా..2లో

### సాయిరెడ్డి స్థానంలో ఫైర్ బ్రాండ్ కు బాధ్యతలు..!!



2లో

అమరావతి : మాజీ సీఎం జగన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీలో తిరిగి జోష్ నింపేందుకు కొత్త కార్యా చరణ అమలు చేస్తున్నారు. అందులో భాగంగా తన తండ్రితో కలిసి పని చేసిన సీనియర్లను తన పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. బెంగళూరు కేంద్రంగా కీలక మంత్రాంగం నడుపుతున్నారు. ఉగాది నుంచి జిల్లాల పర్యటనలకు సిద్దం అవుతున్నారు. ఇదే సమయంలో సీనియర్లు పార్టీ వీడుతున్న సమయంలో వారి స్థానాలకు ముఖ్య నేతలకు అప్పగిస్తున్నారు. సాయిరెడ్డి బాధ్యతలను పార్టీ ఫైర్ బ్రాండ్ కు అప్పగిస్తూ జగన్ నిర్ణయించారు. సాయిరెడ్డి స్థానంలో వైసీపీలో కీలక బాధ్యతల ఖరారు పైన జగన్ కసరత్తు చేస్తున్నారు. పార్టీలో నెంబర్ టూ స్థానంలో ఉంటూ తాజాగా సాయిరెడ్డి రాజకీయ నిష్క్రమణ నిర్ణయం తీసుకున్నారు. సాయిరెడ్డి పార్టీ వీడటం పైన జగన్ కామెంట్స్ చేయటం.. మిగతా..2లో

### బీసీ జనాభా తగ్గించి చూపడంపై రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి: కేటీఆర్



- తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేటీఆర్ సమావేశం
- అనంతరం ప్రెస్ మీట్
- బీసీల జనాభాను ఐదున్నర శాతం తగ్గించి చూపించారని విమర్శలు
- బీసీ జనాభా గణనపై రీ సర్వే చేపట్టాలని డిమాండ్

### ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు మావే: బండి సంజయ్



2లో

- తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- నల్గొండ జిల్లా బీజేపీ నేతలతో బండి సంజయ్ సమావేశం
- ఢిల్లీ ఫలితాల స్ఫూర్తితో బీజేపీని గెలిపించాలని శ్రేణులకు పిలుపు

# మరింత పవర్ ఫుల్ గా రేవంత్

ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం రేవంత్ కు కలిసి వచ్చే అంశంగా చెప్పాలి

సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ ముఖ్యనేతల్లో ఒకరైన కేటీఆర్ 'ఐరెన్ లెగ్'గా పేర్కొన్న వైనం

ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించే విజయం రేవంత్ కు ఎలాంటి సాయాన్ని చేయదు

పాలన మీద పట్టు లేకపోవటంల్లో సైతం కాంగ్రెస్ పార్టీని విజేతగా నిలిపిన ఎపిసోడ్ లో రేవంత్ పాత్రలు

రాష్ట్ర పార్టీని కంట్రోల్ చేసే విషయంలో ఆయనకున్న పరిమితుల నేపథ్యంలో ఆయనకు ఉండాల్సినంత బలంగా లేర



కొన్నిసార్లు ఓటమి కూడా లాభంగా మారుతుంటుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిస్థితి కూడా అలానే ఉందని చెప్పాలి. సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ ముఖ్యనేతల్లో ఒకరైన కేటీఆర్ 'ఐరెన్ లెగ్'గా పేర్కొన్న వైనం చూసినప్పుడు.. ఆయన నోటి నుంచి మరో అనవసరమైన మిగతా..2లో

# ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పందన

న్యూఢిల్లీ : మావోయిస్టులకు ఇవాళ అతి భారీ నష్టం జరిగింది. ఛత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో 31 మంది నక్సల్స్ మృతి చెందారు. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు జవాన్లు కూడా మరణించారు. ఈ ఎన్ కౌంటర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పందించారు. "భారత్ ను నక్సల్స్ రహిత దేశంగా మార్చే దిశగా భద్రతా బలగాలు బీజాపూర్ లో అతి పెద్ద విజయం సాధించాయి. ఈ ఆపరేషన్ లో 31 మంది నక్సలైట్లు మరణించారు. భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి" అని అమిత్ షా సోషల్ మీడియాలో వివరించారు. ఎన్ కౌంటర్ లో ఇద్దరు జవాన్లు వీరమరణం పొందడంపై అమిత్ షా విచారం వ్యక్తం చేశారు. మానవ వ్యతిరేక నక్సలిజంను అంతమొందించడంలో ఇద్దరు ధైర్యశీలురైన జవాన్లను కోల్పోయాం అని తెలిపారు. ఇటువంటి అమరవీరులకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. మరణించిన జవాన్లకుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని అమిత్ షా వివరించారు. ఇక, 2026 మార్చి 31 లోపే దేశంలో నక్సలిజంను రూపుమాపుతామని పునరుద్ఘాటించారు. తద్వారా దేశంలో ఏ పౌరుడు నక్సలిజం కారణంగా ప్రాణాలు కోల్పోయేపరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. కాగా, ఈ ఉదయం జరిగిన ఎన్ కౌంటర్ లో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. దీనికి సంబంధించిన కచ్చితమైన సమాచారం తెలియాల్సి ఉంది.

## ఢిల్లీలో బీజేపీ విజయం చరిత్రాత్మకం.. ప్రతిపక్షహెూదా కావాలంటే 10శాతం సీట్లు దక్కాల్సిందే

మొదటి పేజి తరువాయి

రాజకీయ కాలుష్యంతో ఢిల్లీ వాతావరణం చెడిపోయిందన్నారు. చాలా మంది ఇతర నగరాలకు వెళ్లిపోయారు.. మోదీపై నమ్మకంతోనే బీజేపీని గెలిపించారన్నారు. కొందరు సంక్షేమం పేరుతో అవినీతి చేశారని.. ఏపీకి ఢిల్లీకి చాలా పోలికలు ఉన్నాయని.. బటన్ నొక్కే మోడల్ ఢిల్లీలోనూ విఫలమయ్యారని చంద్రబాబు పేర్కొన్నారు. దేశ ప్రజలందరూ ప్రధాని మోదీ నాయకత్వాన్ని ఆమోదించారని.. తాజాగా ఢిల్లీ ప్రజలు కూడా మోదీ నాయకత్వాన్ని బలపరిచారని చంద్రబాబు చెప్పారు.

ఎమ్మెల్యేకి సరిపోయే ఓట్లు వస్తే ఎమ్మెల్యేనే..

మోదీ మోడల్ బాగుంది కాబట్టే గుజరాత్‌లో ఐదుసార్లు గెలిచారని.. అలా సుస్థిరత అభివృద్ధికి ఏ నాయకుడైనా ప్రయత్నించాలని చంద్రబాబు చెప్పారు. అలాకాకుండా 2.%-% అని మాట్లాడితే అదొక మానసిక హింస అవుతుందన్నారు. మళ్లీ వాళ్లొస్తారనే మానసిక వేదన ప్రజలకు ఉండకూడదంటూ చంద్రబాబు పేర్కొన్నారు. ఎమ్మెల్యేకి సరిపోయే ఓట్లు వస్తే ఎమ్మెల్యేనే.. ప్రతిపక్షహెూదా కావాలంటే 10% సీట్లు దక్కాల్సిందే అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.ం

# ఢిల్లీ సీఎం పదవికి అతిశీ రాజీనామా

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సీనియర్ నేత అతిశీ మార్లేనా రాజీనామా చేశారు. ఈమేరకు ఆదివారం ఉదయం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనాకు తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమి నేపథ్యంలో అతిశీ సీఎం పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా అతిశీ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తమ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ అని వ్యాఖ్యానించారు. పార్టీ ఓటమి పాలైనప్పటికీ బీజేపీ అక్రమాలు, అవినీతిపై తాము చేస్తున్న పోరాటం మాత్రం ఆపబోమని స్పష్టం చేశారు. పార్టీలో కీలక నేతలు ఓడిపోవడం విచారకరమని అన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన కల్కాజీ ఓటర్లకు అతిశీ మరోసారి ధన్యవాదాలు తెలిపారు. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో జైలుపాలైనప్పటికీ సీఎం పదవిని అంటిపెట్టుకుని ఉన్న కేజ్రీవాల్.. బెయిల్ పై బయటకు వచ్చాక రాజీనామా చేశారు. పార్టీ సీనియర్ నేత అతిశీని ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెట్టారు. అనూహ్యంగా దక్కిన సీఎం పదవిలో బాధ్యతగా పనిచేస్తూనే ఎన్నికల తర్వాత మళ్లీ కేజ్రీవాలే సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని అతిశీ చెబుతూ వచ్చారు. అయితే, తాజా ఎన్నికల్లో కేజ్రీవాల్ సహా పార్టీ కీలక నేతలు ఓటమి పాలవడంతో అతిశీ తన పదవికి రాజీనామా చేశారు.

# బీసీ జనాభా తగ్గించి చూపడంపై రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి: కేటీఆర్

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్ లో తమ పార్టీలోని బీసీ నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇటీవల తీసుకువచ్చిన కులగణన సర్వే నివేదికలో బీసీ జనాభాను ఐదున్నర శాతం తగ్గించి చూపించారని ఆరోపించారు. దాదాపు 22 లక్షల మందిని లేనట్టుగా చూపించారని మండిపడ్డారు. బీసీ జనాభాను తగ్గించి చూపడంపై సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కులగణన పూర్తిగా తప్పుల తడక అని, అశాస్త్రీయం అని విమర్శించారు. కులగణన చిత్తు కాగితంతో సమానమని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తగలబెట్టాడని వెల్లడించారు. బీసీ జనాభాపై రీ సర్వే చేసి లెక్కలు తేల్చాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కులగణనలో కేసీఆర్, కేటీఆర్ పాల్గొనలేదని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్లకు సానుకూలం

హైదరాబాద్ : స్థానిక సం స్థల ఎన్నికలలో రిజర్వేషన్లు, రాజకీయ రిజర్వేషన్లు, బిసి ఎంపవర్మెంట్, బిసి డిక్లరేషన్ అమలుపై పలు బిసి సంఘాలు, నేతలు ఇచ్చిన సూచనలు , సలహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అమలయ్యేలా చూస్తామ ని బిసి సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు., బిసిలకు సామాజిక న్యాయం జరగడానికి తమ ప్రభుత్వం పార్టీ క ట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేసారు. సమగ్ర కుటుంబ సర్వేపై అనుమానాలు, అభ్యంతరా లు వ్యక్తం చేస్తున్న బిసి సంఘాలతో సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు, ప్రభుత్వ సలహాదారు, బిసి సంఘాల నేతలు ,మేధావు లు ,ప్రొఫెసర్ లతో సమావేశమై వారి అభిప్రాయాలను సేకరించారు. కుల గణన సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్ది స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాలు, మేధావులు కోరారు. అలాగే రి జర్వేషన్‌లకు చట్టబద్దత కల్పించాలని డిమాం డ్ చేసారు. ఈ సమావేశం లో బీసీ సంఘాలు, మేధావులు వెలిబుచ్చిన అనుమానాలను మం త్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు నివృతి చేశారు. గత సంవత్సరం ఫిబ్రవరి 2024 కేబినెట్ నిర్ణయం తీసుకుంద ని అదే నెల 16వ తేదీన శాసనసభలో బిసి కు లగణన పై తీర్మానం చేసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా వివరించా రు. అయితే పార్లమెంటు ఎన్నికల వల్ల కొంత ఆలస్యమైనట్టు తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వం బిసి కమిషన్ చైర్మన్, సభ్యులను ని యమించిందని తెలిపారు. బిసి కమిషన్ వద్ద ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడంతో ప్లానింగ్ డిపార్టుమెంట్‌కు సమగ్ర సర్వేను అప్పగించినట్లు తెలిపారు. 150 ఇళ్ల ను ఒక గ్రూపింగ్ చేసి పదిమంది ఎన్యూమరేటర్లకు ఒక పరిశీలకుడు లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులు ఈ సర్వే నిర్వహించారని రాష్ట్రస్థాయిలో సందీప్ కుమార్ సు ల్తానియ ,హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి దీనిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారని తెలిపారు. సర్వే కోసం 160 కోట్ల ప్రభుత్వం కేటాయించిందని గ్రామాల్లో సర్వే బాగా జరిగినప్పటికీ, హైదరాబాద్ లాంటి నగరాల్లో కొంత ఇబ్బంది ఏర్పడిందని మంత్రి వివరించారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల కనుగుణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎ న్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుల గణన పూర్తి చేసిందని. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలో అత్యంత పారదర్శకంగా రాజకీయ, సామాజికంగా విద్యాపరంగా, ఆర్థికంగా 'మేం ఎంతో మాకు అంత' నినాదాన్ని నిజం చేయడానికి ఇంటింటి సమగ్ర కుల సర్వే నిర్వహించినట్లు మంత్రి పొన్నం వివరించారు. దీనిని కొన్ని ప్రతిపక్ష పార్టీలు అభ్యంతరాలు లేవనెత్తి గోరంతను కొండంత చేస్తూ కుల సర్వేను తప్పుపడుతున్న తరుణంలో బిసి సంఘాలు , మేధావులు , ప్రొఫెసర్ల తో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి వివరించారు. బిసి కుల గణన ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని, సమాజంలో అట్టడుగు వర్గాలకు న్యాయం చేయడానికి ఎవరు ఎలాంటి సలహాలు సూచనలు ఇచ్చినా స్వీక రిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తమ ప్రభుత్వం ఓపెన్‌గా సలహాలు సూచనలు స్వీకరిస్తు ందని ఇందులో ఎలాంటి దాపరికాలు లేవన్నారు. రాజకీయ లబ్ధి కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి 10 సంవత్సరాలుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌లు బిసిలను అణగదొక్కి సామాజిక న్యాయం చేయకుండా కుల గణన చేయలేదని విమర్శి ంచారు. సమావేశంలో పాల్గొన్న బిసి కమీషన్ చైర్మన్ నిరంజన్ ఎంపి సురేష్ షెట్కర్ ,ఎంఎల్ఎ వీర్ల పల్లి శంకర్, కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కి,మాజి ఎంపి అంజన్ కుమార్ యాదవ్,, బిసి కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్ ,తిరుమల గిరి సురేందర్ ,బాలలక్ష్మి, కార్పొరేషన్ చైర్మన్‌లు నూతి శ్రీకాంత్ గౌడ్ , జ్ఞానేశ్వర్, ఈరవత్రి అనిల్, మెట్టు సాయి కుమార్, జైపాల్ , వినయ్ కుమార్, లతో పాటు బిసి సంఘాల నేతలు ఆర్ కృష్ణయ్య , జాజుల శ్రీనివాస్ గౌడ్ , మాజి బిసి కమిషన్ చైర్మన్ వకులా భరణం కృష్ణమూర్తి , మాజీ ఐఎఎస్ చిరంజీవులు ,మురళి మనోహర్, తాడురీ శ్రీనివాస్ , బాలరాజు గౌడ్, దాసు సురేష్ శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

42% రిజర్వేషన్లకు చట్టం చేయాలి: కృష్ణయ్య

సమగ్ర కులగణనలో తప్పులు జరిగాయని, బిసి జనాభా తగ్గినట్లు లెక్కలు తేల్చడం సరికాదని జాతీయ బిసి సం క్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపి ఆర్. కృష్ణయ్య సమా వేశంలో మంత్రి దృష్టికి తీసుకొచ్చినట్టు చెప్పారు. వాటి ని సరిచేయాలని, స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్‌లు 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేసి రాజ్యా ంగ రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్‌ల పెంపు విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. జరిగిన పొరపాట్లను సరిది ద్దాలని, అవసరమైన చోట రీ సర్వే చేయాలని కోరారు.

సర్వేలో పాల్గొనని వారికోసం స్పెషల్ డ్రైవ్ పెట్టండి : జాజుల శ్రీనివాస్‌గౌడ్

ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే అసమగ్రంగా ఉం దని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. 2011, 2014, 2022 లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 4 కోట్లుందని కాగా ఇప్పటి సర్వేలో 3కోట్ల64 లక్షల జనాభా ఉన్నట్లు చెప్పడం కులగణన అసమగ్రంగా ఉందని స్పష్ట మవుతోంద న్నారు. సర్వేలో పాల్గొనని వారి కోసం ఒక రోజు స్పెషల్ డ్రైవ్ పె ట్టాలని, విదేశాల్లో ఉన్న వారి కోసం ఒక ప్రత్యేక యాప్ ద్వారా వివరాలు సేకరించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. సమగ్ర కుల గణన డాటా ఎంట్రీలో తప్పులు జరిగాయని వాటిని సరిదిద్దాల న్నారు. 2014లో అగ్రకులాలు 21 శాతం ఉన్నాయని సిఎం చెప్పడం సరికాదని అప్పుడు 12 శాతం ముస్లిం జనాభాను కూడా అగ్రకులాల్లోనే ఉన్నారన్న విషయం పరిగణలోకి తీసుకోవాలన్నారు.

# మోదీ సర్కార్ అద్భుత విజయం.. మరో చరిత్ర సృష్టించబోతున్న భారత్..!

మొదటి పేజి తరువాయి



ఈ విషయంలో వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ సమాచారం ఇచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఎగుమతులు తొలిసారిగా రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లకు చేరువలో ఉంది. జూన్ 2025 తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో ఉల్లిపాయ, టమోటా, బంగాళాదుంపల ఉత్పత్తి పెరుగుతుందని భావిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఈ సమాచారాన్ని అందించింది. భారత ఎగుమతులు పెరుగుతున్నాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ రాజ్యసభకు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలలో ఎగుమతుల్లో మంచి పెరుగుదల నమోదు చేసింది. ఈ సంవత్సరం కూడా పెరుగుదల కొనసాగుతుంది. "భారతదేశ చరిత్రలో తొలిసారిగా, మన ఎగుమతులు 800 బిలియన్ డాలర్లను దాటుతాయి" అని గోయల్ ప్రశ్నోత్తరాల సమయంలో అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ శుక్లా అడిగిన ప్రశ్నకు సమాధానంగా, భారతదేశ ఎగుమతులు పెరుగుతున్నాయని స్పష్టం చేశారు.

విదేశీ మారక నిల్వలు పడిపోవడంపై ఉన్న ఆందోళనలను గోయల్ తోసిపుచ్చారు. చాలా నెలలుగా ఇది స్థిరంగా 600 బిలియన్ డాలర్లపైన ఉందని ఆయన అన్నారు. అయితే, దేశీయ కొరత, అధిక డిమాండ్ కారణంగా కొన్ని దిగుమతులు అవసరమని మంత్రి అన్నారు. దిగుమతుల పెరుగుదల ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతం. దేశీయ వినియోగం పెరగడమే దీనికి కారణం. దిగుమతి చేసుకున్న వస్తువులలో పెట్రోలియం ఉత్పత్తులు, కోకింగ్ బొగ్గు, పప్పుధాన్యాలు, తినదగిన నూనెలు ఉన్నాయన్నారు. 'ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేసి ప్రారంభించడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఈ కాలంలో, దిగుమతులు స్పష్టంగా పెరుగుతాయి. ఒక ప్రాంతంలో దిగుమతులు పెరిగినప్పుడు, పరిశ్రమలు ఆ ప్రాంతం వైపు ఆకర్షితులవుతాయి. దీనివల్ల ఉపాధి పెరుగుతుంది. పెట్టుబడి కూడా పెరుగుతుంది. 2025-26 బడ్జెట్ మధ్యతరగతికి పన్ను ఉపశమనం కల్పించడం ద్వారా వినియోగ వ్యయాన్ని కూడా పెంచిందని కేంద్ర మంత్రి తెలిపారు. రాజ్యసభలో ఎగుమతుల అద్భుతమైన పనితీరును పియూష్ గోయల్ వివరించారు. దిగుమతులు పెరగడానికి గల కారణాలను కూడా ఆయన వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కూడా ఎగుమతుల వేగం చెక్కుచెదరకుండా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.అదే సమయంలో, 2024-25లో ఉల్లిపాయలు, టమోటా, బంగాళాదుంపలు సహా అనేక ఉద్యానవన పంటల ఉత్పత్తి పెరుగుతుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉల్లిపాయ ఉత్పత్తిలో గరిష్ట పెరుగుదల 19% ఉంటుంది. దీనితో పాటు, పండ్లు, తోటల పంటలు మరియు సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి కూడా పెరుగుతుంది. అయితే, మొత్తం సాగు విస్తీర్ణం గత సంవత్సరం కంటే కొంచెం తక్కువగా ఉంది. ఉల్లిపాయల విషయానికొస్తే, ఈ సంవత్సరం దాని ఉత్పత్తి 288.77 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. ఇది గత సంవత్సరం 242.67 లక్షల టన్నుల కంటే చాలా ఎక్కువ. టమోటా ఉత్పత్తి కూడా 215.49 లక్షల టన్నులుగా అంచనా వేశారు. బంగాళాదుంప ఉత్పత్తి 595.72 లక్షల టన్నులకు చేరుకుంటుంది. పండ్లలో, మామిడి, ద్రాక్ష, అరటి మంచి ఉత్పత్తి కారణంగా మొత్తం పండ్ల ఉత్పత్తి 1132.26 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. తోటల పంటల ఉత్పత్తి 179.37 లక్షల టన్నులుగా, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 119.96 లక్షల టన్నులుగా అంచనా వేశారు. వెల్లుల్లి, పసుపు ఉత్పత్తిలో కూడా పెరుగుదల నమోదైంది. మొత్తంమీద, ఉద్యానవన ఉత్పత్తి 2024-25లో 362.09 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా, ఇది గత సంవత్సరం కంటే 2.07% ఎక్కువ. అయితే, సాగు విస్తీర్ణం గత సంవత్సరం 29.09 మిలియన్ హెక్టార్ల నుండి ఈ సంవత్సరం 28.84 మిలియన్ హెక్టార్లకు తగ్గింది.

# చంద్రబాబు, నితీశ్ ను 'ఫిక్స్' చేసిన మోదీ- నెక్ట్స్ టార్గెట్..!!

మొదటి పేజి తరువాయి



కొత్త పల్లవి అందుకున్నారు. ఇదే సమయంలో తమ పైనే మోదీ ప్రభుత్వం మనుగడ ఆధార పడి ఉందని భావిస్తున్న మిత్రపక్షాలను ప్రధాని ఫిక్స్ చేసారు. జమిలి వేళ వ్యూహాత్మక ఎత్తుగడలతో అడుగులు వేస్తున్నారు. వరుస విజయాలతో ప్రధాని మోదీకి వరుస విజయాలు దక్కుతున్నాయి. ఢిల్లీలో 27 ఏళ్ల తరువాత బీజేపీకి అధికారం దక్కింది. దీని వెనుక మోదీ - షా ద్వయం వ్యూహాలు పక్కాగా పని చేసాయి. ఆరెస్సెస్ శ్రేణులు శక్తి మేర పని చేసాయి. హర్యానా, మహారాష్ట్రలో బీజేపీ గెలుపులో కీలక పాత్ర పోషించిన ఆరెస్సెస్, ఢిల్లీలోనూ అదే కొనసాగించింది. కాగా, మూడో సారి మోదీ ప్రభుత్వం మిత్రపక్షాల మద్దతుగా కొనసాగుతోంది. కూటమిలో నితీశ్, చంద్రబాబు కీలకంగా మారారు. గతంలో చంద్రాబు, నితీశ్ తో బీజేపీ అధినాయకత్వానికి రాజకీయ అనుభవాలు ఉన్నాయి. దీంతో.. వారితో మైత్రి కొనసాగిస్తూనే.. తమ బలం చాటుతూ తమ సత్తా ఏంటో నిరూపించే ప్రయత్నం చేస్తున్నారు. పెరిగిన మోదీ ఇమేజ్ మరి కొద్ది నెలల్లో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. తాజా కేంద్ర బడ్జెట్ లో బీహార్ మినహా మరే రాష్ట్ర పేరు ప్రస్తావన చేయలేదు. బీహార్ బడ్జెట్ అనే విమర్శలు వచ్చినా.. మోదీ ప్రభుత్వం లెక్క చేయలేదు. బీహార్ లో ఎన్నికల నాటికి పొత్తులు.. సమీకరణాల్లో ఎలాంటి మార్పు లు వచ్చినా...ఎదుర్కునేలా బడ్జెట్ తోనే పక్కా వ్యూహాత్మక అడుగులు ప్రారంభించారు. ఇటు ఏపీ లోనూ ఢిల్లీ కేంద్రంగా ఆసక్తి కర రాజకీయం కొనసాగుతోంది. ఏపీలో చంద్రబాబు సీఎంగా, పవన్ డిప్యూటీ సీఎంగా ఉన్నా.. కీలక నిర్ణయాలు మాత్రం ఢిల్లీతో చర్చించిన తరువాతనే తీసుకునే పరిస్థితి ఏర్పడింది. గతం కంటే భిన్నంగా బీజేపీ ఏపీతో డీల్ చేస్తోంది. పక్కా వ్యూహం ఏపీ ఆర్థిక - రాజకీయ పరిస్థితుల్లో పూర్తి పట్టు సాధించేలా బీజేపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. గత అనుభవాలతోనే బీజేపీ ఈ తరహా ప్లాన్ అమలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ ఏడాది బిహార్, వచ్చే ఏడాది పశ్చిమబెంగాల్, తర్వాత ఏడాది ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. జమిలి దిశగా కసరత్తు చేస్తున్న మోదీ టీంకు ఈ రాష్ట్రాల్లో గెలుపు అవసరం. ఇందు కోసం మిత్ర పక్షాల నుంచి త్ర పక్షాల నుంఎటాంటి ఇబ్బంది లేకుండా ఫిక్స్ చేస్తూ.. ఎన్నికలు జరిగే రాష్ట్రాల పైన ప్రత్యేకంగా ఫోకస్ చేస్తోంది. మోదీ ఇప్పుడు బీహార్ తో పాటుగా ఇండియా కూటమి పైన గురి పెట్టారు. పార్ల మెంట్ సమావేశాల తరువాత ఆపరేషన్ బీహార్ ప్రారంభం కానుంది. దీంతో, రానున్న రోజుల్లో బీహార్ తో పాటుగా ఏపీలోనూ కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది.

## రికార్డు ఉష్ణోగ్రతలు- ఎండల పై బిగ్ అప్డేట్, బీ అలర్ట్..!!

మొదటి పేజి తరువాయి

అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. రికార్డు స్థాయిలో ఏపీ, తెలంగాణలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. ఏపీలోని నందిగామలో వరుసగా ఐదో రోజు దేశంలోనే అత్యధికంగా 37.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రెండు రోజులు పొడి వాతావరణం కొనసాగుతుందని, పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. గత వారం రోజులుగా ఎండ తీవ్రత కనిపిస్తున్నా.. రెండు రోజులుగా పెరిగిపోయింది. అప్రమత్తం గాలుల కారణంగా తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే రాష్ట్రంలో క్రమంగా తేమ శాతం తగ్గుతుందని చెప్పింది. సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవతున్నాయని వెల్లడించింది. కాగా, ప్రస్తుత వేడి తీవ్రత మరో వారం రోజుల వరకు ఉండే అవకాశం ఉందని.. క్రమేణా ఉష్ణోగ్రతలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. వేకువ జామున కొన్ని ప్రాంతాల్లో మంచు కురుస్తోంది. కానీ, 9 గంటల నుంచి పెరుగుతున్న ఎండ మధ్యాహ్నం సమయానికి గరిష్ఠానికి చేరుతోంది. దీంతో, పసి పిల్లలతో పాటుగా వృద్ధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

## ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్.. 31 మంది మావోయిస్టుల మృతి



హైదరాబాద్ : ఛత్తీస్ గఢ్ లో ఆదివారం ఉదయం మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డారు. ఈ క్రమంలో ఎదురుకాల్పులు జరగగా 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. తొలుత 12 మంది చనిపోయారని అధికారులు తెలిపారు. అయితే, ఘటనా స్థలంలో మరిన్ని మృతదేహాలను గుర్తించామని, ఇప్పటి వరకు 31 మంది చనిపోయారని వివరించారు. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్న నేపథ్యంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఘటనలో పలువురు మావోయిస్టులు గాయపడ్డారని సమాచారం. ఘటనా స్థలం నుంచి కొంతమంది మావోయిస్టులు తప్పించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో డీఆర్ జీ, ఎస్టీఎఫ్ బృందాలు ఆ చుట్టుపక్కల ప్రాంతాలను జల్లెడపడుతున్నాయి. ఇటీవల ఒడిశా-ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లాలో ఎన్ కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. కుల్హాడీఘాట్ లో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో 20 మంది మావోయిస్టులు చనిపోయారు. తాజాగా ఆదివారం చోటుచేసుకున్న ఎదురుకాల్పుల్లో బీజాపూర్ జిల్లాలో 31 మంది మావోయిస్టులు మరణించారు. కాగా, తప్పించుకున్న మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ం

## సాయిరెడ్డి స్థానంలో ఫైర్ బ్రాండ్ కు బాధ్యతలు..!!

మొదటి పేజి తరువాయి

అందుకు సాయిరెడ్డి కౌంటర్ పార్టీలో సంచలనంగా మారింది. ఇదే సమయంలో సాయిరెడ్డి స్థానంలో పార్టీలో ఎవరు భర్తీ చేస్తారనే చర్చ మొదలైంది. 2019 లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సాయిరెడ్డి ఉత్తరాంధ్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ గా పని చేసారు. ఆ తరువాత అక్కడ వచ్చిన ఆరోపణలతో సాయిరెడ్డిని అక్కడ నుంచి తప్పించారు. పేర్ని నానికి బాధ్యతలు 2024 లో సాయిరెడ్డి గుంటూరు జిల్లా ఎన్నికల బాధ్యతలు అప్పగించారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీ వీడటంతో అనూహ్యంగా నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా సాయిరెడ్డి పోటీ చేసారు. ఆ ఎన్నికల్లో ఓడి పోయారు. దీంతో, తిరిగి ఉత్తరాంధ్ర బాధ్యతలను జగన్ ఇటీవల సాయిరెడ్డికి అప్పగించారు. ఇక, ఇప్పుడు సాయిరెడ్డి పార్టీ వీడటంతో కీలకమైన ఉత్తరాంధ్ర బాధ్యతల పైన జగన్ కసరత్తు చేసారు. సీనియర్ నేత బొత్సా తోనూ చర్చించినట్లు సమాచారం. ఆ తరువాత ఉత్తరాంధ్ర పార్టీ బాధ్యతల ను సీనియర్ నేత.. పార్టీ ఫైర్ బ్రాండ్ పేర్ని నానికి అప్పగించాలని జగన్ నిర్ణయించినట్లు తెలు స్తోంది. ఎన్నికల్లో ఓటమి తరువాత పార్టీ వాయిస్ బలంగా వినిపిస్తున్న నేతల్లో పేర్ని నాని ఉన్నారు. తాజాగా బియ్యం వివాదంలోనూ ఆయన కుటుంబం కేసులు ఎదుర్కొంది. కీలక భేటీ కాగా, ఈ నెల 12న జగన్ ఉత్తరాంధ్ర పార్టీ నేతలతో సమావేశం కానున్నారు. ఆ సమయంలో కొత్త ఇంఛార్జ్ నియామకం పైన చర్చ చేయనున్నారు. తన ప్రతిపాదన గురించి వివరించి.. అందరి ఆమోదంతో పేర్ని నాని పేరు ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. ఉత్తరాంధ్రలో పార్టీ బలోపేతం దిశగా ఈ భేటీలోనే జగన్ దిశా నిర్దేశం చేయనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ సీనియర్లు కొందరు వైసీపీలో చేరుతారనే ప్రచారం సాగుతోంది. ఈ చేరికల పైనా జగన్ స్పష్టత ఇవ్వనున్నారు. అసెంబ్లీ సమావేశాల తేదీలు ఖరారు కావటంతో.. సభకు హాజరు అంశం పైన తుది నిర్ణయం తీసుకోవటంతో పాటుగా.. జిల్లా పర్యటనల షెడ్యూల్ ఫైనల్ చేయనున్నట్లు సమాచారం.

## ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు మావే: బండి సంజయ్

హైదరాబాద్ : ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ నల్గొండ జిల్లా బీజేపీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీనే గెలుచుకుంటుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. పూర్తి కమిట్ మెంట్ తో పనిచేసే క్యాడర్ బీజేపీకే సొంతమని అన్నారు. ఢిల్లీ ఫలితాల స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నాయని... ఆ రెండు పార్టీల మధ్య క్విడ్ ప్రో కో నడుస్తోందని ఆరోపించారు. వివిధ స్కాముల్లో ఉన్న బీఆర్ఎస్ నేతలను ఎందుకు అరెస్ట్ చేయడంలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ గెలుపు కోసం బీఆర్ఎస్ అంతర్గతంగా పనిచేస్తోందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందాలను ఎండగట్టాలని, కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలకు చెప్పాలని బీజేపీ నేతలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ గెలుపు కోసం ప్రజలు వేచిచూస్తున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులే దొరకడంలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేడంటేనే పరిస్థితి అర్థమవుతోందని అన్నారు. విద్యా వ్యవస్థను మొత్తం అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే తప్పుల తడక అని బండి సంజయ్ విమర్శించారు. బీసీల లెక్క పెరగాలి కానీ, ఎలా తగ్గుతుంది? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఎన్ని నిధులు ఇచ్చామో చర్చకు తాము సిద్ధం అని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# మరింత పవర్ ఫుల్ గా రేవంత్

మొదటి పేజి తరువాయి



మాట వచ్చిన వైనం అర్థమవుతుంది. నిజానికి ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం రేవంత్ కు కలిసి వచ్చే అంశంగా చెప్పాలి. ఒకవేళ ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ తాను లక్ష్యంగా పెట్టుకున్న పది స్థానాలు కాకున్నా.. కనీసం ఐదు స్థానాల్లో విజయం సాధించినా.. ఆ క్రెడిట్ మొత్తం కాంగ్రెస్ అధినాయకత్వానికే తప్పించి.. ప్రచారం చేసిన రేవంత్ ఖాతాలో పడదు. అలాంటప్పుడు డిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించే విజయం రేవంత్ కు ఎలాంటి సాయాన్ని చేయదు. అదే సమయంలో పార్టీ ఘోర ఓటమి మాత్రం రేవంత్ కు భలేగా కలిసి వస్తుందన్న మాట వినిపిస్తోంది. దీనికి కారణం కాంగ్రెస్ అధినాయకత్వం ఆయన మీద తరచూ ఆధారపడాల్సి రావటంగా చెప్పాలి. ఒకప్పుడు దేశ రాజకీయ ముఖచిత్రాన్ని చూస్తే.. ఎక్కడ చూసినా కాంగ్రెస్ అధికార దర్పమే కనిపించేది. అలాంటి పార్టీ ఇప్పుడు దేశ చిత్రపటాన్ని చూస్తే.. మూడుచోట్ల నేరుగా.. రెండుచోట్ల అధికార పార్టీకి మద్దతు ఇచ్చిన పార్టీగానే కనిపిస్తుంది. అసలేం జరిగింది? అలాంటివేళ.. ధనిక రాష్ట్రాల్లో ఒకటైన తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉండటంతో పాటు.. బలమైన ప్రతిపక్షాన్ని నిలువరిస్తూ పని చేసుకుంటూ పోవటం అంత తేలికైన విషయం కాదు. ఆ విషయంలో రేవంత ముందున్నారని చెప్పాలి. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ముగ్గురు ముఖ్యమంత్రులు ఉన్నారు. వారిలో ఒకరు కర్ణాటక సీఎం సిద్దరామయ్య.. రెండోవారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి.. మూడో ముఖ్యమంత్రిగా హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు. ఈ ముగ్గురిలో ఏ రకంగా చూసినా రేవంత్ మెరుగైన రాజకీయ నేతగా కనిపిస్తారు కాంగ్రెస్ పార్టీకి. ఇక.. తాను అధికారనపక్షంలో భాగస్వామిగా ఉన్న రెండు రాష్ట్రాల్ని చూస్తే తమిళనాడు.. జార?ండ్. తమిళనాడు ప్రభుత్వంలో పార్టీ రోల్ ఎంత పరిమితమన్న విషయం తెలిసిందే. జార?ండ్ లోనూ కీరోల్ ఏమీ లేదన్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే.. తెలంగాణ విషయానికే వస్తే.. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్ని కీలకమన్నది చెప్పాలి. అయితే.. పాలన మీద పట్టు లేకపోవకల్లో సైతం కాంగ్రెస్ పార్టీని విజేతగా నిలిపిన ఎపిసోడ్ లో రేవంత్ పాత్రటం.. రాష్ట్ర పార్టీని కంట్రోల్ చేసే విషయంలో ఆయనకున్న పరిమితుల నేపథ్యంలో ఆయనకు ఉండాల్సినంత బలంగా లేరని చెప్పాలి. పాలనా పరంగా చేయకూడని తప్పుల విషయంలో కేర్ ఫుల్ గా ఉంటే.. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో పవర్ ఫుల్ గా మారతారని చెప్పక తప్పదు. తనకు లభించిన సదవకాశాన్ని రేవంత్ వినియోగించుకుంటారా? లేదా? అన్నది కాలమే తేల్చనుంది.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## కూటమి గుంటూరు మేయర్ అభ్యర్థిగా కోవెలమూడి రవీంద్ర (నాని)





గుంటూరు(జనం రిపోర్టర్)గుంటూరు నగరపాలక సంస్థ కూటమి మేయర్ అభ్యర్థిగా కోవెలమూడి రవీంద్ర (నాని)ని ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు శనివారం కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో టీడీపీ శాసనసభ్యులు నగరపాలక సంస్థ కార్పొరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాలకు అనుగుణంగా స్థానిక 37వ డివిజన్ కార్పొరేటర్,కార్పొరేషన్ టిడిపి ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర ని మేయర్ అభ్యర్థిగా నిర్ణయించారు.గుంటూరు టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి గా 2019 సంవత్సరం నుండి 24 వరకు టిడిపి పటిష్టతకు రవీంద్ర ఎంతో కృషి చేశారు.గత రెండు దశాబ్ద కాలంగా సాధారణ కార్యకర్త స్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి రవీంద్ర చేసిన సేవలకు ఎట్టకేలకు గుర్తింపు లభించింది.గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా రవీంద్ర పేరు ప్రచారం జరిగినప్పటికీ సామాజిక సమీకరణాల నేపథ్యంలో గళ్ళ మాధవికి సీటు కేటాయించారు. అయినా పార్టీ విజయానికి రవీంద్ర ఎంతగానో కృషి చేశారు.టిడిపి జోన్ 5 ఇన్చార్జిగా ప్రస్తుతం వ్యవహరిస్తున్నారు.మార్చి 18 తో ప్రస్తుత మేయర్ కావటి మనోహర్ నాయుడు పదవీకాలం నాలుగు సంవత్సరాలు పూర్తవుతుంది.పవన్ కళ్యాణ్ ను వ్యక్తిగతంగా దూషించడం మేయర్ గా కావటి మనోహర్ నాయుడు తీరుతో కూటమి పార్టీలు అతన్ని తొలగించాలని సిద్ధమయ్యాయి.ఇటీవల జరిగిన కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఆరు స్టాండింగ్ కమిటీ స్థానాలను చేజికించుకోవడంలో కోవెలమూడి కీలక పాత్ర పోషించారు.ఈ నేపథ్యంలో మేయర్ పీఠం కూటమి చేదికించుకోవడం తథ్యం.ఎక్స్ అఫీషియో సభ్యులుగా కూడా టిడిపి ప్రజాప్రతినిధులే ఉండటం మరో కలిసి వచ్చే అంశం.

## గార్లదిన్నె మండలంలోనీ కోటంక గ్రామంలో

### ప్రసిద్ధి పుణ్యక్షేత్రంమైన శ్రీ గుంటి కింద సుబ్బారాయుడు స్వామి వారి మాఘమాస ఉత్సవాల సందర్భంగా



సింగనమల,(జనం రిపోర్టర్ ): స్వామి వారిని దర్శించుకున్న శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణ శ్రీ , ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి , మాజీ గాండ్ల కార్పొరేషన్ చైర్మన్ గాండ్ల విశాలాక్షి ,నార్పల మండల నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) , బుక్కరాయసముద్రం మండల నాయకులు శ్రీరామిరెడ్డి , జీసీ బాబు ,ఇతర నాయకులు పాల్గొన్నారు.దర్శన అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారికీ ప్రతేక పూజలు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆలయ మర్యాదలు చేసారు.

## కోలా హాలంగా మిత్రుల కలయిక....



మదకశిర జనం రిపోర్టర్:- చాలా రోజుల తరువాత చిన్న నటి స్నేహితులు కంపెనీ సెక్రటరీ సురేష్, ఆడిటర్ అక్రం, బిజినెస్ కింగ్ ప్రకాష్ హిందూపూర్ పోవు మార్గంనందు పరిగి కట్ట కింద కలిసి సుఖ సంతోషాలు పలు పంచుకోవడం జరిగింది..చిన్న పిల్లల చేత కూడా ఆపద్దలు చొప్పించడం ఘమర్నహం .ఇలాంటి స్నేహం చిరకాలం ముందుకు సాగిపోవాలని కోరుకొన్నారు.జీవితం ఒక చిన్న మలుపు దాన్ని సద్వినియోగం చేసుకోవాలి.కలిసి గట్టిగా ఉండాలని ప్రతి ఒక్క స్నేహితునికి అండగా ఉండాలని కోరుకొన్నారు..

## రెండవ రోజుకు చేరిన సిపిఎం రిలే నిరాహార దీక్షలు




అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):మండల కేంద్రంలోని ధూపాయకుంటలో గత రెండు సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని నివసిస్తున్న లబ్ధిదారులకు పొజిషన్ చూపాలని సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ లో లబ్ధిదారులు చేస్తున్న రిలే దీక్షలు రెండవ రోజుకు చేరాయి. సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ జిఎస్ గోపి దీక్షలో కూర్చున్న వారికి పూల మాలలు వేసి రిలే దీక్షలను ప్రారంభం చేశారు.సిపిఎం మండల నాయకులు అజయ్ అధ్యక్షతన జరిగిన ఈ దీక్షలో కూర్చున్న వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి వెంకటేష్ కె అంజి మహిముద ఈశ్వరమ్మ జరుగుతుంది సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్ ఎన్ రమేష్. అజయ్ లు.ప్రసంగిస్తు. 1997లా అప్పటి మాజీ దయాకర్ రెడ్డి ఉన్నప్పుడు 300.మంది పేద లకు పట్టాలు ఇచ్చి 27ఏండ్లు అవుతున్న పొజిషన్ చూపెట్టక పోవడం తో గత రెండున్నర సంవత్సరాలనుండి సిపిఎం ఆధ్వర్యంలో దుంపాయికుంట లో గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తూన్నామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం మోహన్ రెడ్డికి విన్నవించినా స్పందన లేదని ఆరోపించారు. ప్రస్తుత ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి ఎన్నో సార్లు సమస్య ను విన్న వించిన పేడ చెవిన పెడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే కలెక్టర్ తహసిల్దారుల నిర్లక్ష్యం తో విసుగు చెంది ప్రత్యక్ష పోరాటం లో భాగంగా 8.9.తేదీలలో రిలే దీక్ష లు 10.న.తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కి పిలుపు నీచ్చా మని తెలిపారు.వెంటనే కొత్త పట్టాలు ఇచ్చి పొజిషన్ చూపాలని అక్కడే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో అనంతమ్మ.తిరుమల శ్రీను.మంజుల. సులోచనమ్మ. మహిముదా. వసంత అంజి.పెంటన్న. మసన్న అరుణ్ విజయ్. శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## KS లక్ష్మణ రావు నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



గుంటూరు(జనం రిపోర్టర్) ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో అన్ని ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు కోరారు. గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన్ మందిర్ లో రేపు ఉదయం 10 గంటలకు సభ జరుగుతుందని, అనంతరం ర్యాలీగా గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## విప్లవోద్యమ కార్యశీలి కామ్రేడ్. యాదగిరి స్ఫూర్తితో బలమైన విప్లవోద్యమాలను నిర్మిద్దాం

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వనపర్తి జిల్లా కార్యదర్శి సి హనుమంతు



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):ఆచరణ వాది కామ్రేడ్ కె. యాదగిరి , విప్లవోద్యమ కార్యశీలి ఆయన స్ఫూర్తితో బలమైన విప్లవోద్యమాలను నిర్మించాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ వనపర్తి జిల్లా కార్యదర్శి నాయకులు హనుమంతుపిలుపును ఇచ్చారు. అమరచింత లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం అమరచింతలోని బాస్ లైవ్ పార్టీ కార్యాలయంలో సంస్మరణ సభనునిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కామ్రేడ్. యాదగిరి అన్న విప్లవోద్యమ నిర్మాణంకు పునాదులు వేసిన మూల స్థంభంలాంటి వాడు అన్నారు. అనేక మంది కార్యకర్తలను తీర్చిదిద్ది అందరికి ఆదర్శంగా నిలిచాడు అన్నారు. పెత్తందారుల దోపిడీకి వ్యతిరేకంగా బలమైన విప్లవ పోరాటాలను నిర్మించిన కమ్యూనిస్ట్ యోధుడు అన్నారు. కులావివక్షతకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాణంకు కృషి చేసాడని ఆయనను స్మరించుకోవడం అంటే విప్లవ పోరాటాలను నిర్మించాడమే అన్నారు. నేటి యువతకు ఆదర్శంగా కామ్రేడ్. యాదగిరి అన్న ఆదర్శంగా నిలిచాడని ఆయన పోరాట వారసత్వాన్ని కొనసాంచాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ప్రసాద్, డివిజన్ కార్యదర్శి బోయిన్ పల్లి గణేష్ ,మండల కార్యదర్శి కె రాజన్న మండల కమిటీ సభ్యులు కురుమన్న, ఆశన్న, గ్రామ నాయకులు భక్తి,జిలాని, నాయకులు రమేష్, మురళి, మనివర్ధన్,ఎసన్న తదితరులు పాల్గొన్నారు.

## తబితా ఆశ్రమం లో అరసం

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్ పుట్టిన రోజు వేడుకలు....

### ఆశ్రమ పిల్లలకు అన్నదానం నిర్వహించి

### ఆశీస్సులు అందజేసిన ఏఐటియుసి వై గట్టయ్య దంపతులు....




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 09. రామగుండం తభితా ఆశ్రమం లో ఉన్న పిల్లలకు అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్ పుట్టిన రోజు సందర్భంగా లెనిన్ తల్లి తండ్రులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి మాజీ అధ్యక్షులు వై. గట్టయ్య, వారి సతీమణి రాజేశ్వరి దంపతులు, ఆశ్రమ పిల్లల సమక్షంలో తన కుమారుడు లెనిన్ చే పుట్టిన రోజు కేక్ ను కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆశ్రమ పిల్లలకు అన్నదానం నిర్వహించి వారికి శుభాశీస్సులు అందజేశారు.







ఆశ్రమ పిల్లలందరూ మంచిగా చదువుకొని దేశానికి సేవలు అందించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గట్టయ్య ఆకాంక్షించారు. నిరాశ్రయులైన పిల్లలను చేరదీసి వారికి జీవనం తో పాటు విద్యా బుద్ధులు చేప్పిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్, విమల దంపతుల ను గట్టయ్య అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ మోటుపల్లి దత్తాత్రేయ గారి పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):ఒంగోలు వాస్తవ్యులు శ్రీ మోటుపల్లి దత్తాత్రేయ గారి పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు నలుగురు నిరుపేదలకు భోజనం పెట్టాలన్న మంచి ఉద్దేశంతోటి ఈరోజు హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ద్వారా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి భోజనం అందజేయడం జరిగింది భోజనాన్ని ఈరోజు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సభ్యులు పొదిలి చిన్న బస్టాండ్ లోని ఒక ఏరియాలో తిరుగుతున్న నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది భోజనం అందుకున్న నిరుపేదలు భోజనం అందించిన వారు చల్లగా ఉండాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధా, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మా ఇళ్లస్థలం ఇప్పించండి : మాజీ ఎమ్మెల్యే ఆమంచితో మొరపెట్టుకున్న నిరుపేదలు



వేటపాలెం ఫిబ్రవరి 9 (జనం రిపోర్టర్) : మా ఇళ్ల స్థలం మాకు ఇప్పించండి అని దేశాయిపేట చేనేత కుటుంబాలకు చెందిన నిరుపేదలు చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ను కలిసి మొరపెట్టు కున్నారు. వివరాల్లోకెళితే దేశాయిపేట పంచాయతీ వివేకానంద కాలనీ పక్కన గత సంవత్సరం బలరాం కాలనీ వెలిసింది. ఈ కాలనీలో సొంతిల్లు ఉన్న వాళ్ళు సైతం మళ్లీ స్థలాలు తీసుకున్నారు. గజం భూములేని నిరుపేదలు మాత్రం అట్లాగే మిగిలిపోయి ఉన్నారు వీరందరూ గత ప్రజాప్రతినిధులను ప్రాధాయపడిన కనికరించలేదని విమర్శలు ఉన్నాయి. తమరైన మా గోడు పట్టించుకోని మాకు న్యాయం చేయాలి అంటూ శనివారం ఆమంచి కృష్ణమోహన్ ని కలిసి మొరపెట్టుకున్నారు. ఇళ్ల స్థలాల గురించి సావధానంగా ఆలకించిన ఆమంచి కృష్ణమోహన్ చట్టపరంగా ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆమంచి కృష్ణమోహన్‌ను కలిసిన వారిలో దేశాయిపేట గ్రామానికి చెందిన 50 మంది ప్రజలు పాల్గొన్నారు. ఆయనను కలిసిన వారిలో లేళ్ల సోమశేఖర్, సజ్జ పాపారావు, కపిల్, వెంకట సుబ్బారావు పేర్నేటి నాగరాజు ఉన్నారు

## ఈనెల 14 నుండి అమరచింతలో సయ్యద్ షా రాజావళి దర్గా ఉర్సు ఉత్సవాలు

### ఉర్సు ఉత్సవాల గోడపత్రికల విడుదల



అమరచింత వనపర్తి ప్రతినిధి(జనం రిపోర్టర్ ):అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో వెలసిన హజరత్ సయ్యద్ షా రాజావలి దర్గా 414 వ ఉర్సు ఉత్సవాలు ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఎందుకు సంబంధించి రాజా వారి దర్గా వద్ద ఆదివారం ఫ్లెక్సీ, వాల్ పోస్టర్లను అమరచింత ముస్లిం కమిటీ అధ్యక్షులు ఆయుబ్ ఖాన్ ఆధ్వర్యంలో దర్గా కమిటీ సభ్యులు విడుదల చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 వ తేదీ శుక్రవారం రాత్రి వేండి దర్గా తో గంధోత్సవం, 15 వ తేదీ శనివారం ఉర్సు ఉత్సవాలు, చాదర్ ఊరేగింపు, హైదరాబాద్ వారిచే కవ్వాలి , 16 తేది ఆదివారం భారత్ ఫాతిహా, షాద్ నగర్ వాస్తవ్యులు ఆలిండియా కృష్ణ మహేష్ బాబు యువసేన అధ్యక్షులు ఖాదర్ గోరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉరుసు ఉత్సవాలలో కులమతాలకతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఏడాది మాదిరిగా ఈసారి కూడా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ నిర్వాహకులు ఖాజా హుస్సేన్, రఫీ, కాసిం, మోహిన్, ఖదీర్, తౌఫిక్, షేక్ పాషా, అశ్వక్, దిలీప్, ఇంతియాజ్, సుల్తాన్, పోసిరి గారి విష్ణు తదితరులు పాల్గొన్నారు.




# రేవ డాక్టర్ గరికపాటి లాజరస్ జీవిత పలువురికి ఆదర్శం



రేపల్లె (జనం రిపోర్టర్ ):రెవరెండ్ డాక్టర్ గరికపాటి లాజరస్ మృతి ఢిల్లీలోని క్రైస్తవ సంఘానికి ఆంధ్రాలో వున్న కుటుంబ సభ్యులకు తీరని లోటని పలువురు వక్తలు తెలియజేశారు తన 81 సంవత్సరాల వృద్ధాప్యంలో మృతి ఎక్సచెందినప్పటికీ వారి జీవితకాలంలో60 సంవత్సరాలు వివిధ సేవా కార్యక్రమాలు దైవ సేవకుడిగా సంఘసంస్కర్తగా వృద్ధులకు సేవకుడిగా అనాధలకు అన్నార్తుడుగా అనేక సేవా కార్యక్రమాలు చేసి తనకంటూ ఒక సేవకుడిగా పేరు గడిచారని వక్తలు తెలియజేశారు రెవరెండ్ డాక్టర్ లాజరస్ సేవా కార్యక్రమాలకు తోడుగా వారి సతీమణి పరిశుద్ధం ఎంతో చేయూతను అందించారనడంలో ఎటువంటి సందేహం లేదని తెలియజేశారు ప్రతి పురుషుడు వెనక ఒక స్త్రీ ఉంటుందని నిర్వచనాన్ని తూచా తప్పకుండా అమలు చేసిన వ్యక్తి పరిశుద్ధతమ్మ అని అన్నారు. వారి జీవితకాలంలో లా లాజరస్ గారి చేసిన సేవలు వెనుక పరిశుద్ధమ్మ ప్రోత్సాహం ఎంతో ఉందన్నారువారి జీవితకాలంలో ఎందరో అనాధలకు గృహాలు నిర్మించి వారి మన్నలను పొందేరు.వృద్ధాప్యం కారణంగా క్రమంగా ఆరోగ్యం క్షీణించి 2025 జనవరి 30వ తేదీ తెల్లవారుజామున ప్రశాంతంగా వారి వియ్యంకుడు కస్తూరిరాజ్ మోహనరావు ఇంటి దగ్గర మృ తినోందినారురెవ.డా.గరికపాటి లాజరస్‌నీవు ప్రభువును నీ నివాసస్థలముగా చేసితివి గనుక... నిన్ను కాపాడుటకు ఆయన తన దూతలకు నీ మీద ఆజ్ఞాపించును అని బైబుల్ తెలియ జేస్తుంది రెవ. డాక్టర్ గరికపాటి లాజరస్ ఆంధ్రప్రదేశ్‌లోని కావలిలో వృద్ధాప్యం కారణంగా క్రమంగా ఆరోగ్యం క్షీణించి 30 జనవరి 2025న ఉదయం 10:30 గంటలకు ప్రశాంతంగా కన్నుమూశారు. అతని జీవితంలో చివరి కొన్ని రోజులలో అతని కొడుకు, ప్రేమగల సలాగల కస్తూరిరాజమోహన్ కుటుంబం మరియు అతని సంరక్షణ ఇచ్చే డేవిడ్ %వీ% అతని చుట్టూ ఉన్నారులాజరస్ 1944లో ఆంధ్ర ప్రదేశ్‌లోని జిల్లెల్లమూడి అనే గ్రామంలో హిందూ కుటుంబంలో గరికపాటి వీరయ్య (తండ్రి) మరియు వెంకట సుబమ్మ (తల్లి, మరణ సమయంలో సారా) దంపతులకు జన్మించిన తొమ్మిది మంది సోదరులు మరియు సోదరీమణులలో పెద్దవాడు. అతని అసలు పేరు లక్ష్మయ్య (బలరామ్ అని కూడా పిలుస్తారు). అతను తన గ్రామం నుండి పట్టభద్రులైన కొద్దిమందిలో ఒకడు, అయినప్పటికీ అతను మాతృ శ్రీ జిల్లెళ్ళమూడి అమ్మగారికి సేవలో భక్తుడు-శిష్యుడు. 1966లో క్రైస్తవ కుటుంబానికి చెందిన స్వర్గీయ దాసరి పరిశుద్ధంతో వివాహం చేసుకోవడంతో అతని జీవితం తిరుగులేని మలుపు తిరిగింది. అప్పుడు మూరుకొండపాడు గ్రామంలో పనిచేస్తున్న దివంగత మేజర్ పి. జాన్ (తెనాలి) ద్వారా ఆయన దేవుని వాక్యాన్ని స్పృశించారు. అతను యేసుక్రీస్తును తన రక్షకునిగా స్వీకరించాడు మరియు 'ది సాల్వేషన్ ఆర్మీ' ద్వారా దేవుని సేవలోకి ప్రవేశించాడు .17 సంవత్సరాల మతసంబంధ సేవలో, అతని భార్యతో పాటు, కెప్టెన్లుగా, వారు ఆంధ్రలోని అనేక ప్రాంతాలలో సేవలందించారు - పాలగూడెం, ఏలూరు, నెల్లూరు మరియు చెన్నై, ఢిల్లీ, బెంగళూరు మరియు హైదరాబాద్ వంటి ప్రధాన నగరాల్లో చర్చిలను ఏర్పాటు చేశారు. అతను 1976లో ఇంటర్నేషనల్ కాలేజ్ ఫర్ ఆఫీసర్స్, సాల్వేషన్ ఆర్మీలో ఒక సంవత్సరం శిక్షణ కోసం లండన్ వెళ్ళాడు. తర్వాత, అతను 1984లో షారన్ బాప్టిస్ట్ చర్చ్, కే జి హల్లి, బెంగళూరును స్థాపించాడు మరియు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ పాఠశాల, విల్సన్ గార్డెన్, బెంగళూరుకు మేనేజర్ అడ్మినిస్ట్రేషన్‌గా కూడా పనిచేశాడు.అతను తరువాత 14 సంవత్సరాలులో వివిధ పాత్రలలో తన సేవలను కొనసాగించాడు, అక్కడ అతను బీహార్‌లోని కాలా అజర్ వంటి ప్రజారోగ్య సంక్షోభాలలో ప్రజలకు సంరక్షణ అందించడంలో మరియు ఒరిస్సా జిల్లాలలోని పేదలకు మరియు దక్షిణ-భారత తీర ప్రాంతంలోని తుఫాను/సునామీ విపత్తుల బారిన పడిన ప్రజలకు సహాయం అందించడంలో తన ముద్రను వేశాడు. అతను లో చేరాడు, అక్కడ అతను %ూ×ణూ% రోగులకు పరిచర్య చేశాడు మరియు సంరక్షణ ఇచ్చే నాయకులు మరియు సంస్థలను నిర్మించాడు. తన వృత్తి జీవితంలో చివరిగా, అతను ఢిల్లీ మరియు ముంబైలోని మురికివాడల మధ్య పనిచేశాడు, అతను 2011 సంవత్సరంలో డైరెక్టర్‌గా పదవీ విరమణ చేసిన ద్వారా ఇతర కార్యక్రమాలతో పాటు పొదుపు మరియు క్రెడిట్ ప్రోగ్రామ్‌ల ద్వారా వారిని ఉద్ధరించాడు.అతను వెళ్ళిన ప్రతిచోటా దేవుని వాక్యాన్ని విస్తృతంగా పరిచర్య చేస్తున్నందున అతని పని సంవత్సరాలలో అతన్ని 'పాస్టర్' అని ప్రేమగా పిలిచేవారు. అతను న్యూ ఢిల్లీలోని తన నివాస చర్చిలలో - ఎవాంజెలికల్ చర్చ్ ఆఫ్ ఇండియా, తెలుగు) జనక్‌పురి మరియు బట్లర్ మెథడిస్ట్ చర్చి, ద్వారక మరియు ఢిల్లీ ఆంధ్రా అసోసియేషన్‌లో ప్రత్యేకంగా చురుకుగా ఉండేవాడు. పదవీ విరమణ తర్వాత అతను తన కుటుంబంతో కలిసి ఇంట్లో గడిపాడు మరియు వేదాలను అధ్యయనం చేస్తూ, బైబిల్ ప్రవచనాలు మరియు సంఘటనలతో పాటు సారూప్యతలను గీయడం వంటి పాండిత్య కార్యక్రమాలలో గడిపాడు. అతను గుడ్ న్యూస్ బైబిల్ కళాశాల, చీరాల, ఆంధ్ర ప్రదేశ్ నుండి థియాలజీలో డాక్టరేట్ కూడా పొందాడు.ప్రభువు అతనిని మరియు అతని భార్యను అణకువగల ప్రదేశాల నుండి రప్పించాడు మరియు అతను భారతదేశం మరియు విదేశాలలో వెళ్ళిన ప్రతిచోటా అతనిని ఒక శక్తివంతమైన సాధనంగా చేసాడు. దృఢమైన నమ్మకంతో 'దాన ధర్మం ఇంటి నుంచే ప్రారంభం కావాలి'బీ గరికపాటి కుటుంబానికి పెద్ద కొడుకుగా, దాసరి కుటుంబానికి పెద్ద అల్లుడుగా తన బాధ్యతలను గుర్తొచ్చి, తన అన్నదమ్ములందరికీ ఇరువైపులా అండగా ఉంటూ, మనవరాళ్లందరి పట్ల కూడా అమితమైన ఆసక్తిని కనబరిచాడు. అతనికి కుమార్తె మమత, కుమారుడు మనోహర్, వారి భార్యాభర్తలు, నలుగురు మనుమలు ఉన్నారు. అంతిమంగా, అతను ఒక దిగ్గజం వలె మరియు తరతరాలు గుర్తుంచుకోవడానికి ఒక మెరుస్తున్న నక్షత్రం వలె నిలుస్తాడు. దేవునికి స్తుతి. మనము ఆయనను స్మరించిన ప్రతిసారి దేవునికి కృతజ్ఞతలు తెలుపుతాము

## అక్రమముగా గంజాయిని రవాణా చేసే వ్యక్తులు అరెస్ట్



పెదకాకాని(జనం రిపోర్టర్ ):మంగళగిరి మండలం ఖాజా గ్రామానికి చెందిన గంజి బోయిన శశాంక్ ఏ శశి అను అతను మరియు మంగళగిరి పట్టణానికి చెందిన పెరుగు అనిల్ కుమార్ ఏ పెరుగు అనువారు సుమారు మూడు నాలుగు సంవత్సరాల నుండి విశాఖపట్నం వెళ్లి అర్జున్ అను అతని వద్ద గంజాయిని కొనుగోలు చేసి మంగళగిరి తీసుకొని వచ్చి వాటిని చిన్న చిన్న పాలిథిన్ ప్యాకెట్ లో పెట్టి చుట్టుపక్కల గ్రామాలైన ఖాజా, మంగళగిరి పెద్దకాకాని మండలం ఉప్పలపాడు గ్రామం ఇంకా మొదలైన గ్రామాలు ఉన్న గంజాయి తాగే వాళ్ళకి అమ్మి డబ్బులు సంపాదిస్తూ ఉండేవారు ఈరోజు పెదకాకాని మండలం అరెస్టు చేసి ఎమ్మార్వో గారి ఆధ్వర్యంలో పెదకాకాని పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గారైన శ్రీ నారాయణస్వామి గారిచే పై ఇరువురిని అరెస్ట్ అరెస్టు చేసి జైలుకు పంపడం అయినది

## రాష్ట్రంలో బీసీల
## జనాభాను తక్కువ చేసి చూపడం ప్రభుత్వానికి తాగదు

### బలహీన వర్గాలకు న్యాయం చెయ్యాలని కోరిన అక్కల మల్లేష్ గౌడ్



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఇటీవల రాష్ట్రంలో చేపట్టిన కుల గణన సర్వేలో బీసీ జనాభాను తక్కువ చేసి చూపెట్టడం సరికాదనిఆత్మకూర్ మండల బిసి పొలిటికల్ జెఎసి మండల ప్రధాన కార్యదర్శి పిన్నంచెర్ల అక్కల మల్లేష్ గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ 2014 సమగ్ర కుటుంబ సర్వే లో చేసినప్పుడు బి సి సామాజిక వర్గ ప్రజలు 51% ఉన్నది .ప్రస్తుత సర్వే లో 46% కి ఎట్లా తగ్గిందని బీసీ ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉందని రాష్టం లో 96.9% సర్వే జరిగిందని ప్రభుత్వ ప్రజానిదులు తెలుపుతున్నారు.150 ఇండ్లకు 10 మంది ఎమ్యూనలేటర్ ఒక అబ్జర్వర్ ఏర్పాటు చేసి 50 రోజుల సర్వే చేసి ప్రజల ముందు ఉంచారని ఇందుకు కష్టపడిన అధికారులను అభినందించాల్సిన అవసరం ఉందని తెలుపుతూ సర్వే ఏదైనా రాష్టం లో ముదిరాజ్ బిడ్డలు అత్యాధీకమనీ సమాచారం. సర్వే అనంతరం బీసీ ప్రజల పక్షాన మాట్లాడిన నాయకులకు బీసీ ప్రజలు అండగా ఉంటారని బీసీ ప్రజల్లో సంఖ్య తగ్గడాని గల కారణాలపై పున: పరిశీలించి బలహీన వర్గాలకు న్యాయం చేయాలని కోరారు.సర్వే ద్వారా బీసీ ప్రజల ఆర్థిక స్థితి గతులను ఏ విధంగా మార్చబోతున్నారు.ఎలాంటి ప్రణాళికలు రూపొందించి కుల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో న్యాయం చేయాలని కోరారు.

## కంచికచర్ల మండలం,
## పరిటాల గ్రామంలో దారుణ ఘటన..




ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,(జనం రిపోర్టర్ ):ఇంజనీరింగ్ చదివే విద్యార్థినిపై అత్యాచారం ఘటనపై నందిగామ ఏసిపి తిలక్ మీడియా సమావేశం నిర్వహించారు.పరిటాల గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ (అలియాస్ పిస్) లవ్ పేరుతో అమృతసాయి ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సర చదువుతున్న విద్యార్థిని ని షేక్ గాలి షాహిద్ ( అలియాస్ సిద్దు) అతని రూమ్ తీసుకుని వెళ్ళి హుస్సేన్ బయటకు వెళ్ళడంతో సిద్దు విద్యార్థిని పై అత్యాచారం చేశాడని,విద్యార్థిని కంచికచర్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు అని, షేక్ గాలి షాహిద్ ( సిద్దు ) ప్రథమ ముద్దాయి, షేక్ హుస్సేన్ రెండోవ ముద్దాయి, సహకరించిన ముడోవ ముద్దాయి చింతల ప్రభు దాస్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ తిలక్ తెలిపారు.

## 48 గంటల మన్యం బంద్ కు సంపూర్ణ మద్దతు -సిపిఎం



ఎటపాక(జనం రిపోర్టర్ ): చింతూరు, ఫిబ్రవరి-9: రాజ్యాంగబద్ధ పదవిలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గా ఉన్న అయ్యన్నపాత్రుడు 1/70 చట్టాన్ని సవరించాలని చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివాసి గిరిజన సంఘాలు ఈ నెల 11,12 తేదీలలో 48 గంటల రాష్ట్ర ఏజెన్సీ బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చాయి ఈ బంద్ కు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ,బంద్ జయప్రదంలో భాగస్వామ్యం అవుతాం అని సిపిఎం మండల కమిటీ ప్రకటించింది. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో మండల కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి జీవో నెంబర్ 3 ని పునరుద్ధరిస్తామని చెప్పి ఎన్నికల్లో హామీ ఇచ్చారని నేటికీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు అవుతున్న ఆ హామీ అమలుకు ఇంతవరకు పూనుకోలేదని అన్నారు. ఇచ్చిన హామీ అమలు చేయకుండా, ఉన్న చట్టాలను ఎలా సవరించాలని ఆలోచించడం అత్యంత దుర్మార్గమని అన్నారు.ఎన్నికల ప్రచారంలో గిరిజన ప్రాంత జీవోలను చట్టాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు టూరిస్ట్ డెవలప్మెంట్ కోసం గిరిజనుల భూములకు రక్షణగా ఉన్న 1/70 చట్టాన్ని సవరించాలని ప్రకటించడం దుర్మార్గమని అన్నారు. ఇది ఆదివాసి ప్రాంత హక్కులు చట్టాలకు భంగం కలిగించడమేనని ఆరోపించారు. అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతమా దానిమీద ప్రభుత్వం వైఖరి స్పష్టంగా తెలియచాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న వనరులను పెట్టుబడిదారులకు ఆదాయాలుగా మలిచి ఏజెన్సీ ప్రాంతానికి, ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్న ప్రభుత్వ విధానాలపై ఆదివాసిలంతా ఐక్యంగా తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తక్షణమే స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలపై ప్రకటన చేయాలని, ఆదివాసీల హక్కులు చట్టాలను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ చట్టాల రక్షణ కోసం, స్పీకర్ వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 11,12న జరిగే 48 గంటల మన్యం బందుకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ, బంద్ జయప్రదం లో భాగస్వామి అవుతామని ప్రకటించింది. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు సీసం సురేష్,ఎర్రంశెట్టి శ్రీనివాస్, ముట్టం రాజయ్య, పోడియం లక్ష్మణ్, మల్లం సుబ్బమ్మ, మడకం చిన్నయ్య,సవలం కన్నయ్య, చింతా రాంబాబు, పత్రా రమేష్, కారం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో బోయిన్పల్లి ఎత్తన్ అను దివ్యాంగ బాలుడికి ట్రై సైకిల్ అందజేత



పొదిలి (జనం రిపోర్టర్ ):మీరు చూస్తున్న ఈ బాబు పేరు బోన్ పల్లి ఎఫ్తాన్ ఈ బాబు ఈగల పాడులో నివసిస్తున్నాడు పూర్తిగా ఫ్లోర్ వాకర్ చదువుకునే ఆసక్తి ఉన్న బయటికి వెళ్లలేని పరిస్థితి అమ్మ నాన్న పొలం వెళ్తే కానీ ఇల్లు గడవని పరిస్థితుల్లో స్కూల్ కి తీసుకు వెళ్లలేక ఇంటి వద్దనే వదిలిపెట్టి వెళ్లేవాళ్లు ట్రై సైకిల్ కి గవర్నమెంట్ కి అప్లై చేద్దామన్న వయస్సు సరిపోక ఆన్లైన్ కూడా తీసుకోలేదు ఇంకా చేసేది లేక చదువుకునే ఆసక్తి ఉన్న చదువుని వదిలేసి ఇంటి వద్దనే ఉంటున్నాడు ఇదిలా ఉండగా తెలిసినవాళ్లు ఒక సమితి వాళ్ళు ట్రై సైకిళ్లు దాతల ద్వారా అందజేస్తున్నారని వివరాలు చెప్పి ఫోన్ నెంబర్ ఇవ్వడం జరిగింది దివ్యాంగుడి నాన్నగారు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఫౌండర్ కి కాల్ చేసి బాబుకి ఉన్న సమస్య చెప్పడం జరిగింది వెంటనే ఫౌండర్ నరసింహారావు దాత ద్వారా ట్రై సైకిల్ సేకరించి ఈరోజు దివ్యాంగుడు ఎత్తాను కు ట్రై సైకిల్ అందజేయడం జరిగింది దివ్యాంగుని అమ్మగారు మా బాబు చదువుకునేందుకు ట్రై సైకిల్ అందజేసినందుకు సమితి సభ్యులకు మరియు ట్రై సైకిల్ అందజేసిన దాతకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు మరియు ఆంజనేయులు మరియు రాధా తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు టెండర్లు పిలవాలి.:-
## సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్



ఎటపాక (జనం రిపోర్టర్ ): ఎటపాక :- గిరిజనులకు ఉపాధి కల్పించే తునికాకు సేకరణకు సంబంధించి టెండర్ ల ప్రక్రియ చేపట్టాలని సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ డిమాండ్ చేశారు. గుండాల కాలనీలో సోందే రామారావు అధ్యక్షతన పార్టీ మండల కమిటీ అత్యవసర సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బొప్పెన కిరణ్ మాట్లాడుతూ గిరిజనులకు రెండో ఆదాయ వనరుగా భావించే తునికాకు సేకరణ కు సంబంధించి టెండర్లను పిలిచి ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రూనింగ్ త్వరగా చేపట్టాలని కోరారు. అలాగే 2012 నుండి పెండింగ్ లో ఉన్న తునికాకు బోనస్ ను కార్మికులకు వెంటనే చెల్లించాలని కోరారు. సకాలంలో ప్రూనింగ్ చేపట్టకపోవడం వలన గిరిజనులకు ఆదాయ వనరుల తగ్గుతుందన్నారు. ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీ పై కూడా ఇది ప్రభావం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మర్లపాటి నాగేశ్వరావు, జిల్లా కమిటీ సభ్యుడు ఐ వి, మండల కార్యదర్శి కాకా అర్జున్, మండల కమిటీ సభ్యులు పులుసు బాలకృష్ణ, జి హరి, పొడియం రత్తమ్మ, జి హుస్సేన్ పాల్గొన్నారు.

## గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11,12 తేదీల్లో
## జరిగే రాష్ట్ర మన్యం బంద్ పోస్టర్ ఆవిష్కరణ



రాజవొమ్మంగి,ఫిబ్రవరి 9 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయం వద్ద ఆదివారం ఆదివాసీ గిరిజన సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాథం మాట్లాడుతూ ఫిబ్రవరి 11,12 తేదీల్లో 48 గంటల జరిగే రాష్ట్ర మన్యం బంద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం బంద్ పోస్టర్ను సంఘం నాయకులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి కోండ్ల సూరిబాబు మాట్లాడుతూ 1/70 చట్టాన్ని సవరించాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకిస్తూ ఆదివాసి అఖిలపక్ష ప్రజా సంఘాలు ఈనెల ఫిబ్రవరి 11,12 తేదీల్లో నిర్వహిస్తున్న 48 గంటల మన్యం బంద్ ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క గిరిజన యువతి యువకులు పాల్గొని మన్యం బంద్ ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏజెన్సీలో1/70 చట్టం పరిరక్షణకై ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.చట్ట సవరణపై ప్రభుత్వ పెద్దలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. ఈ వాక్యాలను వ్యతిరేకిస్తూ తలపెట్టిన మన్యం బంద్ ను విజయవంతం చేసి ఈ కూటమి ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసేందుకు ఆదివాసి ప్రజా సంఘాలన్నీ ఏకం కావాలని అన్ని వర్గాల,ప్రాంత ప్రజలు బంద్ కు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు జగన్నాథం,సభ్యులు నాగరాజు,లోవరాజు,లక్ష్మణ్ రెడ్డి,సూరిబాబు,తదితరులు పాల్గొన్నారు

## నేడు నర్వ ,మరికల్ మండలాలలో
## ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పర్యటన



నర్వ వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి నేడు నర్వ మరికల్ మండలాలలో పర్యటిస్తారని నర్వ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆదివారం చెన్నయ్య సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.పాతర్చేడు గ్రామంలో ఉదయం 9:00 గంటలకు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం పాతర్చేడ్ గ్రామ అధ్యక్షులు లంకాల మహేష్ ఆధ్వర్యంలో ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం నర్వ మండలంలోని ఉందేకోడు గ్రామంలో ఉదయం 10:00 గంటలకు బీరప్ప బండారు దేవర్ల కార్యక్రమంలో పాల్గొని బీరప్పకు మొక్కలు తీర్చుకుంటారు. అక్కడినుండిమరికల్ మండలం కన్మనూర్, చిత్తనూర్,ఎక్లాస్పూర్,జిన్నారం గ్రామాల లబ్ధిదారులకు కన్మనూర్ రైతు వేదిక నందు మధ్యాహ్నం 11:15 నిమిషాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొంటారని తెలిపారు.నర్వ మండల కేంద్రంలో రైతు వేదిక నందు నర్వ మండలంలోని అన్ని గ్రామాల లబ్ధిదారులకు మధ్యాహ్నం 12:30 నిమిషాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు కిసాన్ సెల్ కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ మరియు మహిళా కాంగ్రెస్ బీసీ సెల్ మరియు ఎస్సీ సెల్, ఎన్ ఎస్ యు ఐ, మైనార్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

## శ్రీ భ్రమరాంబ దేవస్థానంలో
## జనం మరియు క్రైమ్ న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ




పెదకాకాని(జనం రిపోర్టర్ ):శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరి దేవస్థానం డిసీ లీలా కుమార్ డిప్యూటీ కమిషనర్ వారి ఆధ్వర్యంలో జనం పేపర్ మరియు క్రైమ్ న్యూస్ క్యాలెండర్ ను వారి చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగినది డిప్యూటీ కమిషనర్ లీలా కుమార్ ఆఫీసులో క్యాలెండర్ ను డిప్యూటీ కమిషనర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ జనం రిపోర్టర్ క్రైమ్ న్యూస్ మరియు తాతినేని శ్రీనివాసరావు జూనియర్ అసిస్టెంట్ అర్చకులు ప్రతాప్ అర్చకులు వినోద్ స్వాములు ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు దినదినం అభివృద్ధి చెంది ప్రజలు మనలు పొంది నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చేరవే విధంగా ఉండాలని సమస్యల పట్ల వేగవంతంగా పనిచేసే విధంగా పనిచేయాలని నిరంతరం ప్రజలు మమేకమై నిజాన్ని నిర్భయంగా తెలియజేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాతినేని శ్రీనివాసరావు జూనియర్ అసిస్టెంట్ అర్చకులు ప్రతాప్ అర్చకుల వినోద్ స్వాములు తదితరులు పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే దంపతులు
## గిరిజన యువతి వైద్య ఖర్చుల నిమిత్తం 50 వేలు ఆర్థిక సాయం



రాజవొమ్మంగి,రంపచోడవరం ఫిబ్రవరి 9 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ వై రామవరం మండలం పి ఎర్రగొండ గ్రామానికి చెందిన పల్లాల శ్రీలత అనే యువతి గత కొంతకాలంగా లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా కూటమి నేతల ద్వారా ఈ విషయం తెలుసుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ దంపతులు ఆదివారం వై రామవరానికి చెందిన టిడిపి ముఖ్య నాయకులు గొర్లె శ్రీకాంత్,బాలయోగి,కూటమి నేతల సమక్షంలో వైద్య ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడమే కాకుండా అనారోగ్యంతో ఉన్న శ్రీలతను ఆమె స్వగ్రామం నుండి హైదరాబాద్ ఆసుపత్రి వరకు తీసుకువెళ్లేందుకు ఎమ్మెల్యే దంపతులు సొంత అంబులెన్స్ కూడా ఏర్పాటు చేశారని వారు తెలిపారు కష్టాల్లో ఉన్న ప్రతి వారిని స్వయంగా కలుస్తూ లేదా కూటమి నేతల ద్వారా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ దంపతులను ఏజెన్సీ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు అభినందించారు

## భీమవరం మండలంలో స్వచ్ఛభారత్..
## ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య డ్రైవ్...





భీమవరం ఫిబ్రవరి 09జనం రిపోర్టర్: గ్రామాల్లో స్వచ్ఛభారత్ లక్ష్యాన్ని నెరవేరుస్తున్నామని, జిల్లా పంచాయతీ అధికారి అరుణ,భీమవరం డి ఎల్ పిఓ అధికారి బాలాజీ ఆదేశాలు మేరకు భీమవరం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కూడా ఆదివారం పారిశుద్ధ్య నివారణ డ్రైవ్ చేసినట్లు భీమవరం పరిషత్ ఇఓపిఆర్డి నామేశ్వరరావు వెల్లడించారు. భీమవరం మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో స్వచ్ఛతను నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. డ్రైన్ లలో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతోపాటు బ్లీచింగ్ కూడా చల్లడం జరిగిందని, చెత్త నుండి సంపదలు తయారు చేసే కేంద్రాలను కూడా స్వచ్ఛత చేసినట్లు ఆయన వెల్లడించారు. అంతేకాకుండా గ్రామాలలో చెత్తను కూడా ఎప్పటికప్పుడు తొలగిస్తున్నామన్నారు. గ్రామాలలో అవసరమైన చోట బ్లీచింగ్ ను చల్లడంతో పాటుగా వీధులన్నీ కూడా శుభ్రపరచడం జరిగిందన్నారు. భీమవరం మండలంలో ప్రతి గ్రామాన్ని పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య నివారణ చేయడం జరుగుతుందన్నారు.

## మా స్థలం కబ్జా చేశారు
## పాతపాడు సర్పంచ్ కుటుంబ సభ్యుల ఆరోపణ.



మొగల్తూరు(జనం రిపోర్టర్ ):తమ కుటుంబానికి చెందిన స్థలాన్ని బంధువులు ఆక్రమణలకు పాల్పడుతున్నారని పాతపాడు గ్రామ సర్పంచ్ కొప్పాడ లక్ష్మీ తులసీ,ఆమె భర్త ఉమామహేశ్వరరావు వారి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులకు సుమారు 18 ఎకరాల ఆక్వా చెరువులు ఉన్నాయన్నారు. ఆభూమిని అనుకుని తన మేనత్త భూమి 1.10 ఎకరాలు మెరక భూమి ఉందన్నారు. ఈభూమిలో విద్యుత్ లైన్తో పాటు షెడ్డు ఉందన్నారు. అయితే ఈ భూమికి రాజకీయ పలుకుబడితో తప్పుడు రికార్డులు సృష్టించిన బంధువులు భూమి యజ మాని విద్యుత్ లైన్ ధ్వసం చేయించడంతో పాటు షెడ్లు అక్రమంగా తొలగిస్తున్నారన్నారని అధికారులు విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కుటుంబ సభ్యులు కోరారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ను గెలిపించాలి.



మొగల్తూరు,(జనం రిపోర్టర్ ): ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, టీడీపీ నరసాపురం ఇన్చార్జ్ పొత్తూరి రామరాజులు కోరారు. ఆదివారం మొగల్తూరు లో గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికి వెళ్ళి తొలిప్రాధాన్యతా ఓటు రాజశేఖర్ కు వేయాలని కోరారు. కూటిమి పాలనలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పార్టీ పరిశీలకుడు సూర్యనారాయణరాజు, నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు గుత్తుల సాయి, మండల టీడీపీ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, కలిదిండి కుమార్ బాబు, కత్తిమండ ముత్యాలరావు, జక్కం శ్రీమన్నారాయణ ,పాలా రాంబాబు, మామిడిశెట్టి సత్యనారాయణ, పంపన భగవాన్, కవురు నాగేశ్వరరావు, జనసేన నాయకులు నిప్పులేటి తారక రామారావు, ముక్కు పుల్లయ్య నాయుడు, దేశంశెట్టి శ్రీను, లక్కు బాబి, కొప్పాడి నాగరాజు, పెంకే చంటి, మెండి రాజేష్, , వాతాడి ఉమా మహేశ్వరావు, కుక్కల రవి, ముక్కుగిరి, దాసరి కృష్ణాజి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి సిపిఐ సంపూర్ణ మద్దతు

## ఎసీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



కరీంనగర్,(జనం రిపోర్టర్ ): కరీంనగర్,నిజామాబాద్,అదిలాబాద్,మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సిపిఐ నేతలు జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి తెలిపారు.కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలోని సిపిఐ జిల్లా కార్యదర్శిల సమావేశం ఆదివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగింది.సమావేశమునకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, ఈ.టి. నర్సింహ లు ముఖ్య అతిథులుగా హాజరై



పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి కి మద్దతు రాష్ట్ర పార్టీ నిర్ణయించిన విషయాన్ని తెలియజేశారు. పార్టీ నిర్ణయం ప్రకారం పట్టభద్రుల నియోజకవర్గంలో ఉన్నటువంటి పార్టీ శ్రేణులతో పాటు పట్టబద్రులందరినీ కలిసి నరేందర్ రెడ్డి ని గెలిపించడం కోసం పార్టీ నాయకత్వం కృషి చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే తన గెలుపు కోసం సిపిఐ సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సిపిఐ కార్యాలయానికి వచ్చి సమావేశంలో పాల్గొన్న వారిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర నాయకులు, జిల్లా కార్యదర్శులు గెలుపుకు హామీ ఇచ్చారు.సమావేశంలో సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి సిద్ధిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు,పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం.జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్.మంచిర్యాల జిల్లా కార్యదర్శి.రామడుగు లక్ష్మణ్ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి.ముడుపు ప్రభాకర్ రెడ్డి.హనుమకొండ జిల్లా కార్యదర్శి.కర్రే భిక్షపతి. నిజామాబాద్ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్.నిర్మల్ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్ తదితరులు పాల్గొన్నారు.

# : కృప గాస్పెల్ చర్చి పాస్టర్ సింగయ్య ఆర్థిక సహాయం





ఎటపాక (జనం రిపోర్టర్ ):అల్లూరిసీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం, పట్టుచీర గ్రామం.నిరుపేద కుటుంబాన్ని అనారోగ్యంగా ఉన్న పాయం మాధవరావు గత రోజులుగా అనారోగ్యంతోఇబ్బంది గుర్తించి కృపా గాస్పెల్ చర్చ్ బియ్యం దుప్పట్లు పిల్లలకు కూడా సహాయం చేయడం జరిగింది ఈ రోజు మీ పాస్టర్ ఉయిక పీటర్ సింగయ్య .. పాల్గొన్న గ్రామ పెద్దలు తెల్లంసత్యనారాయణ, వాసం రాజు, తెల్లం పార్వతి, పాయం చెల్లమ్మ, మడకం సాయమ్మ, మడివి చెల్లెమ్మ, సాయం కమల తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ ను పరామర్శించిన వైకాపా ఇన్చార్జ్ ఈరలక్కప్ప



మడకశిర (జనం రిపోర్టర్ ):మడకశిర పట్టణంలో వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పకృదిన్ అనారోగ్యంతో బాధపడుతూ తుమకూరు ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స అందుకుని మడకశిర పట్టణంలో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పకృదిన్ భాష విషయం తెలుసుకొన్న వైకాపా ఇన్చార్జ్ ఈరలక్కప్ప వారి నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ,ముస్లిం మత పెద్దలు రాంతుళ్ళ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మానపల్లి నరసింహమూర్తి, కురుబ శేషు, జబి ఉల్లా ,దూబేషాబ్ అక్రమ్,అరుణ్ భాష,నరసింహ, నయాజ్ భాష,అంజలి, రంగనాథ్, శివరాజు,యంజారప్ప తదితరులు పాల్గొన్నారు

# వృద్ధురాలిని గొంతు గోసి చంపిన దండగలు





రేపల్లె (జనం రిపోర్టర్ ):మృతురాలు అయిన పసుపులేటి సరస్వతి వేంకటేశ్వర రావు,68 సంవత్సరములు, కులము తెలగ, 3 వార్డ్, మునసబు వారి పాలెం, రేపల్లె పట్టణము అను ఆమెను తన ఇంటిలో ఈ రోజు తెల్లవారు ఝామున చంపి ఉంటారని మృతురాలి చిన్న కుమార్తె అయిన తులసి ఉషారాణి అను ఆమె ఇచ్చిన రిపోర్ట్ మేరకు సీఐ శ్రీ మల్లిఖార్జునరావు గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు సంతానము. మృతురాలు భర్త మొదటి సంబంధము నకు ఒక మగ పిల్లవాడు కృష్ణారావు సంతానము. ఆస్తి కుటుంబ కలహాల నేపథ్యంలో హత్య జరిగి ఉండవచ్చు అని రిపోర్ట్ ఇచ్చినారు.

# : వైయస్సార్ జిల్లా రచయితల మహాసభలో " ఆకుల రఘురామయ్య"కు ఘన సన్మానం



నార్పల,(జనం రిపోర్టర్ ): వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రెండవ సాహిత్య సాంస్కృతిక మహాసభల్లో అనంతపురం జిల్లాకు చెందిన ఆకుల రఘురామయ్యను ఘనంగా సన్మానించారు. ఈనెల 8,9 తేదీలలో రెండు రోజులపాటు వైయస్సార్ కడప జిల్లాలోని శంకరాపురం నందుగల ఐ.ఎం.ఏ ఆడిటోరియం నందు వెయేళ్ళ తెలుగు సాహిత్యం , రాయలసీమ భాగస్వామ్యం అనే అంశంపై మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలను యోగివేమన విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు, పాలకమండలి సభ్యులు, వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు ఈ మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన శతాధిక కవిసమ్మేళనంలో మధురాంతకం రాజారాం సభా వేదికపై ఆదివారం ప్రత్యేక కవిసమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో ..... గోరుముద్దలు తినిపిస్తుంది , ప్రతి తెలుగు తల్లి తన బిడ్డకు,చందమామ రావే, జాబిల్లి రావే అని పాడుతూ, ఊయల లూపుతూ, జో కొడుతుంది తన బిడ్డను, జో అచ్యుతానంద, జోజో ముకుందా అని పాడుతూ , కొండల్లో నెలకొన్న, పరమాత్మకే కాదు,గుండెల్లో గూడు కట్టుకున్న,అంతరాత్మకు మేలుకొలుపులు వినిపించాడు.....అంటూ తెలుగు పద కవితా పితామహుడు అన్నమయ్య గురించి కవితా గానం చేసిన ఆకుల రఘురామయ్యను వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, యోగివేమన విశ్వవిద్యాలయం పూర్వా ఆచార్యులు మూల మల్లికార్జున రెడ్డి, లయన్ కాసింఖాన్, డాక్టర్ నాగ దత్త గిరి రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రము, జ్ఞాపిక, మెడల్ తో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీ వేత్తలు ఆచార్య వెలుదండ నిత్యానందరావు, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, ఆచార్య శలాక రఘునాథ శర్మ, ప్రముఖ శతావదాని నరాల రామిరెడ్డి, జింక సుబ్రహ్మణ్యం, తవ్వా వెంకటయ్యల తో పాటు తెలుగు భాషా అభిమానులు, సాహితీవేత్తలు కవులు, కళాకారులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడిని పరామర్శించిన జక్కని సంజయ్ కుమార్



శంకరపట్నం (జనం రిపోర్టర్ ):శంకరపట్నం మండల పరిధిలోని ఎరడపల్లి గ్రామానికి చెందిన పంజాల చంద్రయ్య అనే గీత కార్మికుడు కొంత కాలం క్రితం తాటిచెట్టు ఎక్కే క్రమంలో క్రింద పడి గాయాల పలు కాగా అపస్మారక స్థితిలో ఉన్న తనను కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం చేయించారు. ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న చంద్రయ్యను బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.ఆయన వెంట బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు బొంగోని అభిలాష్, న్యాయవాది బొంగోని హరికృష్ణ, పోతునూరి నవీన్, దళిత సంఘం నాయకులు దేవునూరి భాస్కర్, బీసీ యువజన నాయకులు ఇజ్జగిరి కిట్టు, రమేష్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# : పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి





నార్పల,(జనం రిపోర్టర్ ):నార్పల మండలం గడ్డం నాగేపల్లి గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ అనుబంధం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య ఆధ్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర ఈ కార్యక్రమంల. ముఖ్య అతిథిగా ఆధారం జరిగింది ఆయన మాట్లాడుతూ. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పట్టణాలలో రెండు సెంట్లు పల్లెల్లో మూడు సెంట్లు ఇవ్వాలని పేదల నుండి వినతి పత్రాలు స్వీకరించడం జరిగింది గ్రామంలో నిరుపేదలు ఎవరెవరు ఉన్నారు ఎవరికి ఇంటి స్థలాల్లో లేవో వారందరితో ఈరోజు స్వీకరించడం ఇంటి స్థలాల అర్జీలు స్వీకరించడం జరిగింది కూటమి ప్రభుత్వం ఏదైతే ప్రజలకు హామీ ఇచ్చిందో హామీను నెరవేర్చాలని పేదలు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర సిపిఐ సీనియర్ నాయకులు నాగరాజు సుధాకర్ సహాయ కార్యదర్శి చాపల రామంజి. సూరి.చంద్ర నారప్ప నాగలక్ష్మి చిన్నక్కయ్య అలివేలమ్మ తులసమ్మ. పాపోడు రాముడు చిన్న వీరప్ప సావిత్రి తదితరులు పాల్గొన్నారు

# సంజీవ్ నగర్ కాలనీలో మనిషి పుర్రె, ఎముకలు ప్రత్యక్షం..





పొన్నూరు(జనం రిపోర్టర్ ):పొన్నూరు పట్టణంలోని సంజీవ్ నగర్ కాలనీ ప్రధాన రహదారిలో ఆదివారం మధ్యాహ్నం మనిషి పుర్రె ,ఎముకలు ప్రత్యక్షమయ్యాయి. కాలనీలోకి వెళ్లే ప్రజలు రహదారిలో ఇవి ప్రత్యక్షమవడంతో భయాందోళనకు గురయ్యారు. కావాలనే ఎవరైనా చేశారా! క్షుద్ర పూజలు చేసేందుకు ప్రయత్నించారా! అని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ప్రజలు తెలిపారు. గతంలో కూడా ఇటువంటి ఘటన జరిగిందని అధికారులు విచారణ చేపట్టి నిగ్గు తేల్చాలని ప్రజలు అంటున్నారు.

# డిజిటలేషన్ 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోండి



గుడబండ (జనం రిపోర్టర్ ):మండలంలోని రైతులువ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆంధునీకరణ (డిజిటలేజైషన్) చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య యూనిక్ ఐడి ఆధార్ కార్డ్ తరహంలో రైతులకు అందించినది కావున ప్రతి రైతు కూడా స్వంత భూమి గల రైతులు మాత్రమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు పొందాలంటే ఈ రైతులు 14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా వచ్చే పథకాలు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ రాయితీలు పెట్టుబడి మరియు ఎరువులు రాయితిలు పంట బీమా పంటకు కనీసం మద్దతు ధర పంట రుణాలు మరియు వివిధ రకాల వ్యవసాయ అనుబంధ రంగాల్లో శాఖలు సేవల పొందాలంటే తప్పనిసరిగా సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ తెలిపారు

## నూతనంగా నిర్మించిన జామియా మసీద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పలు రాజకీయ నాయకులు



మడకశిర (జనం రిపోర్టర్ ):మడకశిర పట్టణంలో ఆర్య పేట నందు నూతనంగా నిర్మించిన జామియా మసీద్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ముఖ్య అతిథులకు జామియా మసీద్ కమిటీముస్లిం సోదరులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి,మాజీ మంత్రివర్యులు హెచ్ బి నరసేగౌడ్,మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఈరన్న,మాజీ ఎమ్మెల్యే సుధాకర్, మాజీ ఎమ్మెల్సీ గుండుమాల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర



కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మైనారిటీ అధ్యక్షులు భక్తర్ ,వైకాపా సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనపల్లి మూర్తి,ముస్లిం మత పెద్దలు రాంతుళ్ళ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మానపల్లి నరసింహమూర్తి, డాక్టర్ కృష్ణమూర్తి, మండల కన్వీనర్లు దాసే గౌడ్, కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర, రాళ్లపల్లి నజీర్ బాషా ,కురుబ శేషు, జబి ఉల్లా, దూబేషాబ్ అక్రమ్,అరుణ్ భాష, నరసింహ, అంజలి, రంగనాథ్, శివరాజ్ యంజారప్ప తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...!!
## 22 సంవత్సరాల ఆత్మీయ సమ్మేళనలో పాలు
## పంచుకున్నటువంటి విశ్వామిత్రుడు సిద్ధూలూరి రమేష్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ):ఎన్నో సంవత్సరాల తర్వాత పూర్వవిద్యార్థులంతా ఒకచోట కలుసుకోవడాన్ని మించిన ఆనందం ఇంకోటి లేదని, స్కూల్లో చదువుకునే రోజుల్లో జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటే ఆ మధురానుభూతులే వేరు అంటూ మాట్లాడిన తీరు ఆనందభాష్పాలను కలిగించిందని పూర్వ విద్యార్థులన్నారు.ఆదివారం వికారాబాద్ లోని కొండబాలకృష్ణ రెడ్డి గార్డెన్ లో నిర్వహించారు.పూర్వ విద్యార్థులు 22 సంవత్సరాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కలుసుకున్నారు.నవాబుపేట మండలం, చించల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2001%-%02 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.విద్యాబోధనతోనే ఉన్నత స్థాయికి ఎదగారని పూర్వ విద్యార్థులు గురువర్యులను కొనియాడారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పలువురు పూర్వ ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులను అందరినీ కలవడం తమకెంతో సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు.ఎన్నో సంవత్సరాల తర్వాత పూర్వవిద్యార్థులంతా ఒకచోట కలుసుకోవడాన్ని మించిన ఆనందం ఇంకోటి లేదని, స్కూల్లో చదువుకునే రోజుల్లో జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటే ఆ మధురానుభూతులే వేరు అంటూ మాట్లాడిన తీరు ఆనందభాష్పాలను కలిగించిందని పూర్వ విద్యార్థులన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, విద్యార్థినీలు,ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన పరమేశ్వర్,రమేష్,రాజేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి,రవీందర్,కరీష్ కుమార్,అనురాధ,అరుణ చెన్నూబేగం,బంధయ్య మిత్రలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కేశఖండన కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,



శింగనమల మండలం.(జనం రిపోర్టర్ ):శింగనమల గ్రామానికి చెందిన ముంత నారాయణ కుమారుడి కేశఖండన కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ హాజరయ్యారు. ఆదివారం ఎర్రగుంటపల్లి పొలిమేర పెద్దమ్మ దేవాలయం నందు జరగిన కేశఖండన కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె వెంట టిడిపి నాయకులు పసుపల శ్రీరామిరెడ్డి. ఆకుల బాబు. జీసీ బాబు.చిన్న ఆంజనేయులు. బ్యాల్లసుదర్శన్.గుర్రం లక్ష్మీనారాయణ.ముం తా వెంకటేష్. టిడిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 11-12 తేదీల్లో 48 గంటల నిరవదిక రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ జయప్రదం చేయండి



వేలేరుపాడు(జనం రిపోర్టర్ ): వేలేరుపాడు మండలం పూచిరాల గ్రామంలో ఆదివాసి, గిరిజన, ప్రజా సంఘాల సమావేశం జరిగింది, ఈ సమావేశం లో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి మడకం, ఏసుబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి కారం, ధారయ్య, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ధర్ముల, రమేష్ లు మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు 1/70 చట్టాన్ని సవరించాలని చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఫిబ్రవరి 11-12 తేదీలలో జరిగే 48 గంటల నిరవధిక రాష్ట్ర మన్యం బంద్ ను చేపడుతున్నట్టు తెలిపారు. అయ్యన్నపాత్రుడు విశాఖలో జరిగిన పర్యాటక అభివృద్ధి సదస్సులో ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి 1/70 చట్టం మరియు అటవీ హక్కుల చట్టం అడ్డుగా ఉన్నాయని వ్యాఖ్యానించడం దారుణం అన్నారు,ఆ చట్టాలను సవరణ చేయడం ద్వారా పెట్టుబడులు ఆకర్షించి, పర్యాటక రంగం అభివృద్ధి చేయొచ్చని, ఆ చట్టాలను సవరణ చేయాలనీ అనడం అయన అవివేకానికి నిదర్శనం అన్నారు. అయ్యన్నపాత్రుడు ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, గిరిజన ప్రజానీకానికి వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు,11-12 తేదీలలో జరిగే బంద్ లో మండలంలో ఉన్న ఆదివాసి, గిరిజన సంఘాలు, ఆదివాసి ప్రజానీకం పెద్ద సంఖ్యలో పాల్గొని మండలంలో ఉన్నటువంటి వ్యాపార, వర్తక, వాణిజ్య సంఘాలు సహకరించాలని స్కూల్స్,కాలేజీలు,హెూటల్స్ స్వచ్ఛందంగా మూసివేసి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మడివి దుర్గారావు, నాయకులు కారం వెంకట్రావు, గిరిజన సమాఖ్య మండల అధ్యక్షులు కట్టం వెంకటేశ్వర్లు, కంగాల, గంగరాజు, ఆదివాసి యువ చైతన్య సంఘం నాయకురాలు మడకం సునీత,రజిని తదితరులు ఉన్నారు.

## విలేకరుల ముసుగులో అక్రమ దందాలకు పాల్పడుతున్నా వారిపై కేసు నమోదు...
### ఎవరైనా ఇలాంటి బెదిరింపులకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలి: ఎస్ఐ శ్యామ్ పటేల్....

రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 09.ఆదివారం జక్కుల శ్రీధర్, మొగిలి అనిల్ లు, గోదావరిఖని, రాజన్నల కులానికి చెందిన మారుభేరస్తులు సంపుటం గ్రామంలో 6 ఎద్దులను కొనుగోలు చేసుకుని, ఒక మహేంద్ర వ్యాన్లో పెద్దపల్లి పశువుల సంతకు అమ్ముకొనుటకు తీసుకెళుతుండగా, తెల్లవారుజామున అందాద 3-20 నిమిషములకు ఒక ఫోర్డ్ కార్ నెంబర్ ఏపి 36 ఎం 1166 గలదానిలో 7 గురు వ్యక్తులు 1. చొప్పదండి జనార్ధన్ నేటితరం విలేకరి, మూగజీవాల సేవా సంఘం అధ్యక్షులు, డి జె ఎఫ్ డిస్టిక్ ప్రెసిడెంట్, 2. తుంగ రమేష్ జిల్లా వాణి విలేఖరి,3. మాసాని రమేష్ భద్రాద్రి న్యూస్ రిపోర్టర్,4. తోడేటి సంతోష్ జిల్లా వాణి రిపోర్టర్, 5) జిల్లపల్లి పోచం జిల్లా వాణి రిపోర్టర్, 6. తగరం వెంకటేష్ ధ్రువ న్యూస్, 7.దొబ్బల విష్ణ జిల్లా వాణి రిపోర్టర్, అను వారు వేమనపల్లి వైన్స్ షాప్ దగ్గరలో ఇట్టి పశువుల వ్యాను అడ్డగించి, తాము విలేకరులమని అందులో ఆవులు ఉన్నాయని, పరిమితికి మించి తీసుకపోతున్నారని, అందులో ఒకరు మూగజీవాల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడనని, అట్టి వ్యాన్ లో ఉన్న ఫిర్యాదుని, మరో వ్యక్తిని వ్యాన్ సీజ్ చేపిస్తామని, జైలుకు పంపిస్తామని భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు డిమాండ్ చేయగా వారు ఒప్పుకోకపోగా పోలీస్ వారికి సమాచారం ఇస్తున్నామని చెప్పి, మీరు బేరానికి ఇటువైపు వస్తే మీ సంగతి చూస్తామని కూడా బెదిరించడం జరిగిందనీ పిర్యాదు చేయడం జరిగింది.ఫిర్యాది 20 జనవరి 2025న. తెల్లారి జామున మూడు గంటలకు ఫిర్యాది అన్న కొడుకు గాదె మహేష్ బర్లను (గేదెల) కొనుక్కొని కల్లంపల్లి నుండి గోదావరిఖనికి వెళ్లుచుండగా, కల్లంపల్లి స్కూల్ దగ్గర వాహనాన్ని అడ్డగించి బజరంగ్దళ్, గో సంరక్షకులమని కొందరు, మరికొందరు విలేకరులమని 3 లక్షలు ఇవ్వమని లేకుంటే కేసులు పెడదామని బెదిరించి, డబ్బులు ఇవ్వకుంటే మీ సంగతి చూస్తామని కూడా బెదిరించడం జరిగింది. వీరి బెదిరింపులకు భయపడి ఫిర్యాది 25 వేల నగదు, మహేష్ తన ఫోన్ పే నెంబర్ 9177 322 625 నుండి అందులోనే ఉన్న తోడేటి సంతోష్ అను వ్యక్తి ఫోన్ పే నెంబర్ 966 68643 కి బలవంతంగా ఫోన్ పే ద్వారా డబ్బు బదిలీ చేయించుకోవడం జరిగిందని, 3 ఫిబ్రవరి 2025న పై వ్యక్తులు మాస్కులు ధరించి ఫిర్యాదు బావమరిది ఆవులు ఐలయ్య దున్నపోతులు కల్లంపల్లిలో కొనుక్కొని వ్యానులో గోదావరిఖని తీసుక వెళ్ళుచుండగా, దస్నాపూర్ ఆశ్రమ పాఠశాల మూలమలుపు వద్ద ఆపి లక్ష రూపాయలు డిమాండ్ చేసి 15000 నగదు తీసుకోవడం జరిగిందని, రాజన్నల కులానికి చెందిన వారిని విలేకరుల ముసుగులో భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు కా చేసినారని వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని ఫిర్యాది కోరగా, పై వారందరిపై కేసు నమోదు అయినది.వీరి ఆగడాలపై బాధితులు ఎవరైనా ఉంటే నిర్భయంగా నీల్వాయి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని కోరడమైనది.

# క్రైస్తవ సమాజానికి మాదిరి: ఫాదర్ ముంగమూరి దేవదాసు



పెదకాకాని(జనం రిపోర్టర్ ):ఆధ్యాత్మిక మార్గదర్శి - విద్యావేత్త- సంఘ సంస్కర్రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిన ప్రార్థనలుఆయన ఆశయ సాధన కోసం కృషి చేద్దాంబైబిల్ మిషన్ అధ్యక్షులు రెవరెండ్. జె. శామ్యేల్ కిరణ్ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సమాజానికి ఫాదర్ ముంగమూరి దేవదాసు అయ్య మార్గదర్శకంగా నిలిచారని కాకాని స్వస్థిశాల నిర్వాహకులు, బైబిల్ మిషన్ అధ్యక్షులు రెవరెండ్ జె. శామ్యేల్ కిరణ్ అన్నారు. గుంటూరు జిల్లా పెదకాకాని తో పాటుగా రెండు తెలుగు రాష్ట్రాలలో మానవాళికి సేవ చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసిన గౌరవనీయమైన ఆధ్యాత్మిక నాయకుడు, బైబిల్ మిషన్ వ్యవస్థాపకులుదైవజనులు ఫాదర్. ముంగమూరి దేవదాసు జ్ఞాపకార్థ కూడిక ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా బైబిల్ మిషన్ అధ్యక్షులు రెవరెండ్ జె. శామ్యేల్ కిరణ్ మాట్లాడుతూ ఫాదర్ ముంగమూరి దేవదాసు అయ్య 1840 లో తూర్పు గోదావరి జిల్లా, కడియం మండలం జేగురుపాడు గ్రామంలో యోనా, సత్యవతమ్మ లకు జన్మించారని చెప్పారు. 1960 సంవత్సరం ఫిబ్రవరి 9వ తేదీన గుంటూరు బేతేలు గృహంలో తుది శ్వాస విడిచారన్నారు. సన్మార్గంలో నడవడానికి మానవాళికి దిశ నిర్దేశం చేశారన్నారు. ఆయన జీవితకాలంలో అనేక అద్భుతాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి దైవ మరియు మానవ మన్ననలు పొందారని తెలిపారు.సిరిని ఎప్పుడూ తాకకుండా, పరిశుద్ధ బ్రహ్మాచారిగా, యోగిగా జీవితాన్ని గడుపుతూ, భక్తుల ప్రార్థనలను భగవంతుని చెంతకు చేర్చి, వారి జీవిత లక్ష్యాలను సాధించడంలో సహాయపడే గొప్ప వనరుగా ఉన్నారని తెలిపారు.అసంఖ్యాక వ్యక్తులకు ఆశాజ్యోతిగా, స్ఫూర్తిగా నిలిచారు. ఆయన నిస్వార్థ సేవ, కరుణ, వివేకం అన్ని వర్గాల ప్రజల హృదయాల్లో ఆయనకు ప్రత్యేక స్థానాన్ని సంపాదించిపెట్టాయి అని ఆయన గొప్పతనాన్ని వివరించారు.రాజమండ్రిలో మిషనరీల వద్ద విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నారని, ఆంగ్లం, సంస్కృతం, తెలుగు భాషల్లో మంచి ప్రావీణ్యం సంపాదించారని వివరించారు.విద్యాభ్యాసం తర్వాత ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారు. ఆయా భాషలపై ఉన్న పట్టుతో ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు రచించారు. కర్ణాటక, హిందూస్తానీ రాగాలతో, సులభమైన చందస్సుతో రచించిన కీర్తనలు నేటికీ ప్రాచుర్యంలో ఉన్నాయి. ఆయన రచనలపై పలు విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు నేటికీ జరుగుతున్నాయి.క్రైస్తవ బోధనల కోసం మ్యాజిక్ లాంతరును ఉపయోగించారు. గ్రామాల్లో, తీర్థయాత్రల ప్రాంతాల్లో బొమ్మలు చూపిస్తూ బోధనలు చేసేవారు. క్షయ, కలరా, మసూచి వంటి వ్యాధుల బారిన పడిన వారికి తన ప్రార్థనల ద్వారా స్వస్థత చేకూర్చేవారు. ఆయన ప్రార్థనల ద్వారా స్వస్థత పొందిన వారు నేడు దేశ, విదేశాల్లో ప్రముఖ హెూదాల్లో ఉన్నారు.ఏ మతమును, ఏ వ్యక్తిని ద్వేషించకూడదు, దూషించకూడదు అని ఆయన బోధించారు. "దేవుడు మీతో చెప్పినది చేయుడి" అనే సిద్ధాంతంతో 1938 లో బైబిల్ మిషన్ను స్థాపించారు. గుంటూరులోని బేతేలు గృహం ప్రపంచంలోని బైబిల్ మిషన్ సంఘాలకు కేంద్ర బిందువుగా ఉంది.1949 లో పెదకాకానిలో స్వస్థిశాల ను ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రతి సోమవారం స్వస్థత ప్రార్థనలు, ప్రతి రెండో శనివారం ఉపవాస ప్రార్థనలు నేటికీ జరుగుతున్నాయి. ఫాదర్ దేవదాసు గారు జీవించిన



కాలంలో బేతేలు గృహ ఆవరణలో మహెూత్సవాలు జరిగేవి. 1995 నుండి నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట మహెూత్సవాలు జరుగుతున్నాయి.ఫాదర్ ముంగమూరి దేవదాసు కి భాషా వరము, స్వస్థపరచుట, ప్రవచన వరం, దయ్యములను వెళ్లగొట్టుట, ఆశీర్వాదాలు అందించుట వంటి ప్రత్యేక వరములు ఉండేవి.దేవుని ప్రియ శిష్యుడుఫాదర్. ముంగమూరి దేవదాసు అయ్య ఆధ్యాత్మిక సేవలు అందించి ప్రజలను చైతన్యవంతులను చేశారు. ఆయన దేవుని ప్రియ శిష్యుడిగా నిలిచారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆధ్యాత్మిక సేవతోపాటు సామాజిక సేవ చేస్తున్నామని, ఆదర్శనీయమైన క్రైస్తవ సమాజాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. దైవజనులు దేవదాస్ అయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బైబిల్ మిషన్ అధ్యక్షులు రెవరెండ్ జె. శామ్యేల్ కిరణ్ కోరారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఆయా ప్రాంతాలలో జరిగిన ప్రత్యేక ప్రార్థన కూటములలో బైబిలు మిషను వైస్ ప్రసిడెంటు రెవరెండ్ పి. జాన్ దేవదాసు, సెక్రటరీ రెవరెండ్ కోట్ల ప్రశాంత్ కుమార్, జాయింట్ సెక్రటరీలు రెవరెండ్. డి. సుధాకర్, రెవరెండ్. ఆగమనరావు, రెవరెండ్ .రవి, గవర్నింగ్ బాడీ సభ్యులు, ంవరెండ్లు, యాజకులు, సేవకులు, సేవకురాండ్రు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్



నందలూరు, (జనం రిపోర్టర్ ):భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధిలో దూసుకుపోతున్న దేశంగా మారబోతోందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు పేర్కొన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి విజయ దుందుభి మోగించిన సందర్భంగా అరవపల్లి లోని ఆర్ అండ్ బి అతిథిగృహ సమీపంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం బాటసంచ కాలుస్తూ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో నాగోతు రమేష్ నాయుడు రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తో ఫోనులో మాట్లాడుతూ స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా శిథిలావస్థకు చేరుకుందని దాని నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు షబ్బీర్ అహ్మద్, పోతురాజు మస్తానయ్య, హిమగిరినాథ్ యాదవ్, జయచంద్ర రెడ్డి, టిడిపి నాయకులు ఆర్ముగం విశ్వనాథ్, చామంచి పెంచలయ్య, మోడపోతుల రాము, మౌలా, మెహర్ జనసేన పార్టీ నాయకులు గురివి గారి వాసు, కొట్టే శ్రీహరి, ఆకుల చలపతి తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య, రక్తదాన శిబిరానికి విశేష స్పందన



నందలూరు,(జనం రిపోర్టర్ ):మండలంలోని కువైట్ ప్రభాస్ నందలూరు యూత్ వారి సహకారంతో అల్ హాది వెల్ఫేర్, హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సమీపం లో ఆదివారం ఏర్పాటు చేసిన మెగా వైద్య, రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించినట్లు ఆ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఇబ్రహీం, అన్నమయ్య జిల్లా ప్రెసిడెంట్ సయ్యద్ నజీర్, జిల్లా సలహాదారుడు షేక్ కరిముల్లా తెలిపారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ వైద్య శిబిరంలో 250 మంది రోగులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. చిన్న పిల్లలకు, వయోవృద్ధులకు, కంటి సమస్యలకు, కీళ్ల సమస్యలకు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. దాదాపు 55 మంది రక్తదానాన్ని చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో కడపకు చెందిన ప్రముఖ కీళ్ల వైద్యులు డాక్టర్ జహంగీర్, కంటి వైద్యులు డాక్టర్ ఆసిఫ్, చిన్నపిల్లల స్పెషలిస్ట్ సయ్యద్ ఫరూక్ హుస్సేన్, మధుమేహ సమస్యలకు డాక్టర్ జయ భాస్కర రావు, గైనకాలజిస్ట్ మస్తానమ్మ,డాక్టర్ కాలేశా, పర్యవేక్షణలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులతో పాటు వైద్యుల సూచన మేరకు ఈసీజీ వంటి పరీక్షలు కూడా ఉచితంగా చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## గంగనపల్లి వెంకటరమణ కు ఘన సత్కారం



నందలూరు,(జనం రిపోర్టర్ ): మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు పండితులు, కవి గంగనపల్లి వెంకటరమణ ఆదివారం కడపలో ఘన సన్మానం అందుకున్నారు. "వెయ్యేళ్ల తెలుగు సాహిత్యం - రాయలసీమ భాగస్వామ్యం" అనే పేరుతో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రెండవ సాహిత్య, సాంస్కృతిక మహాసభలలో గంగనపల్లి వెంకటరమణ పాల్గొని కవితా గానం చేశారు."మన రాయలసీమ చరిత" అనే శీర్షికతో ఆయన రచించిన పద్య కవితలను సభాముఖంగా వినిపించారు. కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ మూల మల్లికార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, ప్రముఖ అవధాని ఆముదాల మురళి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెల్దండ నిత్యానందరావు, కవితా విద్యా సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు అలపర్తి పిచ్చయ్య చౌదరి, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య, డాక్టర్ జి. వి. సాయిప్రసాద్, డాక్టర్ భూమిరెడ్డి స్వరూప రాణి, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వర చారి తదితరుల చేతుల మీదుగా ఆయన శాలువా, జ్ఞాపిక, ప్రశంశాపత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

## అనాధలు లేని సమాజం నిర్మించాలి....
## ప్రతి ఒక్కరూ తమకున్న దాంట్లో కొంత సహాయం చేయాలి....
### సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నాగేష్...




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం :ఫిబ్రవరి 09. గోదావరిఖని మనమంతా అనాధలు లేని సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ లు అన్నారు. ఈ మేరకు శనివారం రామగుండం మూడవ డివిజన్ న్యూ పోరట్ పల్లి కి చెందిన సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ ప్రధాన కార్యదర్శి చీమల ఆనంద్ మాతృమూర్తి చీమల కమల 11వ. వర్ధంతిని గోదావరిఖనిలోని బాలల సంరక్షణ సంస్థ అనాధ పిల్లల మధ్యన జరుపుకుని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్




నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ దంపతులు హాజరై ఆశ్రమంలోని 20 మంది చిన్నారులకు అన్నం వడ్డించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రార్థించే పెదవుల కన్నా, సహాయం చేసే చేతులే మిన్నా అని, తమ దగ్గర ఉన్నదాంట్లో ఇలాంటి చిన్నారులకు కొంత సహాయం చేయాలని అన్నారు. సమత ఫౌండేషన్ సభ్యుడు చీమల ఆనంద్ తన తల్లి జ్ఞాపకార్థం ఈ చిన్నారుల మధ్య వర్ధంతిని జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. అనాథలను నివారించడానికి సమాజం, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం నుండి సమిష్టి కృషి అవసరం అని తెలిపారు. వారి కుటుంబాలను బలోపేతం చేయడం, పునరావాస కార్యక్రమాలను ప్రోత్సహించడం, ఇలాంటి ఆశ్రమాల వంటి స్వచ్ఛంద సంస్థలకు మద్దతు ఇవ్వాలన్నారు. పన్ను ఆదా చేసే విరాళాల ఎంపికలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా, మనం గణనీయమైన ప్రభావాన్ని చూపగలమన్నారు స్వచ్ఛందంగా, విరాళం ఇవ్వడం లేదా అవగాహనను వ్యాప్తి చేయడం ద్వారా ప్రతి ఒక్కరూ ఏదో ఒక విధంగా సహకరించవచ్చని తెలిపారు. అనాథలు లేని సమాజాన్ని నిర్మించడానికి మనమందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక దళ్ నాయకులు, సమతా ఫౌండేషన్ సభ్యులు కుమ్మరి యువరాజ్, జిమ్మిడి అశోక్, చందనగిరి శివప్రసాద్, జిమ్మిడి శాంతి కుమార్, కాంగ్రెస్ పార్టీ మూడవ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, ఈదునూరి జమున బాలల సంరక్షణ సంస్థ నిర్వాహకులు పోచంపల్లి రాజయ్య, ఆశ్రమంలోని చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## జామియా మసీద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర (జనం రిపోర్టర్ ):పట్టణంలోని ఆదివారం జామియా మసీద్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ గుండుమాల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం సోదరుల అభివృద్ధికి ఎల్లవేళలా కూటమి ప్రభుత్వంలో మా సహాయ సహకారాలు ఉంటాయి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నారు మడకశిర పట్టణంలో టిప్పు సుల్తాన్ పరిపాలన కాలంలో దాదాపు 250 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన జామియా మసీదును ముస్లిం సోదరులు నూతన హంగులతో కొత్తగా ఎక్కడ లేని విధంగా మసీదు భవనాన్ని నిర్మించినందుకుముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తార్ సాబ్,మండల కన్వీనర్లులక్ష్మీనారాయణ ,దాసిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓ బుళేష్, మాజీ సర్పంచ్ మాధవ రాజు, కౌన్సిలర్లు ఉమా శంకర్, తెలుగు యువత తిమ్మరాజు, ముస్తఫా, మహబూబ్ బాషా, సక్లైన్ , రాళ్లపల్లి నజీర్, అసిదుల్ల, కార్యదర్శి ఈరన్న, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మహిళలు బీసీల హక్కుల కోసమే అంబేద్కర్ న్యాయశాఖ మంత్రి కి రాజీనామా....

### తీట్లరమేష్ బాబు సీఈవో ఆలయ ఫౌండేషన్...





రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 09. దేశంలోని మహిళలందరికీ హిందూ కోడ్ బిల్లు ద్వారా సమాన హక్కు కావాలని, అదేవిధంగా బీసీలకు సమన్యాయం జరగాలని భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశించారని పెద్దపల్లి సెషన్ కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ మారే కిషోర్ అన్నారు. గోదావరిఖని పట్టణంలో ప్రతి ఆదివారం నిర్వహించే మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మారే కిషోర్, గోదావరిఖని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆర్ఎంవో డాక్టర్ చంద్రశేఖర్, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల,రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు తో కలిసి పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్లు కలలుగన్న రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు, సామాజికంగా ఆర్థికంగా సాంస్కృతికంగా విద్యాపరంగా రాజకీయంగా చైతన్యవంతులు కావాల్సిన అవసరం ప్రతి అనగారిన వర్గాలపై ఉందన్నారు , సామాజిక మార్పు కోసం అన్ని వర్గాలు కలిసి పని చేయవలసిన తరుణం ఆసన్నమైందన్నారు, పూలే అంబేద్కర్ జ్ఞానమాల చాలా గొప్ప కార్యక్రమం అని అభినందించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ నాడు పార్లమెంటులో మహిళలకు సమాన హక్కుల కోసం హిందూ కోడ్ బిల్లు బీసీలకు సమన్యాయం కోసం పార్లమెంట్లో ప్రస్తావన తీస్తే, బిల్లును రద్దు చేసేందుకు ఆనాటి పాలకులు వ్యవహరించారని ఆవేదన చెందారు. దానికి నిరసనగా బాబాసాహెబ్ అంబేద్కర్ తన న్యాయశాఖ మంత్రికి రాజీనామా చేసిన మహోన్నతుడు అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు పూర్తిగా తీసుకొని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం మారే కిషోర్ ను, డాక్టర్ చంద్రశేఖర్,ను ఎండి నవాబ్ అబ్దుల్లాను ఘనంగా సన్మానించారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పిడుగురాళ్ల కిష్టయ్య రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ కో కన్వీనర్ గొర్రె నర్సింగరావు, జిల్లా కోకన్వీనర్లు, పోగుల రంగయ్య, దుబాసి బొందయ్య, గద్దల శశిభూషణ్, అంతర్గాం మండల సీనియర్ నాయకులు ఉప్పులేటి పవన్ కుమార్, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎంఏ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరం చంద్రశేఖర్, ప్రముఖ కళాకారుడు ఇనుముల రాజమౌళి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎండి నవాబ్ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సమ్మయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు పెరిక రవి మచ్చ గిరి పుల్లూరు మహేందర్ బాదే వెంకటేష్, కలవల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆనంద సమ్మేళనం....






రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 09. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణం లోని విశ్వకళ హైస్కూల్ లో 2000-2001లో 10వ. తరగతి విద్యను అభ్యసించిన, పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఫిబ్రవరి 9న. గోదావరిఖని పట్టనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వకళ హైస్కూల్ కరెస్పాండెంట్ పిల్లి రాజమౌళి, విద్య బోధన చేసిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హాజరైనారు. విద్యార్థిని, విద్యార్థులు కరెస్పాండెంట్ తో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నాటి స్మృతులను నెమరు వేసుకొని, అభినందనలు తెలుపుకొని సంతోషాలను పంచుకున్నారు. విశ్వకళ హైస్కూల్లో విద్యను అభ్యసించిన విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో ఒక సేవా ట్రస్ట్ ను ఏర్పాటు చేయాలని హై స్కూల్ కరస్పాండెంట్ తన మనోభావాన్ని వ్యక్తం చేయగా, ఏర్పాటుకు హాజరైన వారందరూ తమ సుముఖతను వ్యక్తం చేయడం జరిగింది. ఏర్పాటు చెయ తలపెట్టిన ట్రస్టు ద్వారా విశ్వకల హైస్కూల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు వివిధ రకాల సేవలు అందిస్తుందని కరస్పాండెంట్ పిల్లి రాజమౌళి స్పష్టం చేశారు.

## ఢిల్లీ ప్రజాతీర్పుకి శిరస్సువంచి వందనం......

### అంతర్గాం బీజేపీ మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 09. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బీజేపీ నియోజక వర్గ ఇంచార్జి కందుల సంధ్య రాణి, జిల్లా బీజేపీ అధ్యక్షులు కర్ర సంజీవ్ రెడ్డి సూచనల తోఢిల్లీ లో జరిగిన ఎన్నికల్లో తీర్పు వెలువడిన సందర్భంగా బీజేపీ పార్టీ అధికారం లోకి వచ్చిన సందర్భంగా అంతర్గాం మండల కేంద్రం లో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు బోడకుంట సుభాష్ ఆధ్వర్యంలో బాణ సంచా కాల్చి, స్వీట్ లు పంచిపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ.. గత 12 సంవత్సరాలనుండి ఢిల్లీ ప్రజల ను పీల్చి, పిప్పి చేసినట్టునవంటి ఆప్ పార్టీ అహంకారానికి, స్కామ్ లకు వ్యతిరేకంగా వారి గుర్తు చీపురు తో ఊడ్చి పెట్టిన తీరు చరిత్రత్మకం విసిగి పోయిన ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ కు పట్టం కట్టినందుకు ఢిల్లీ ప్రజలకు శిరస్సు వంచి వందనాలు తెలియచేస్తున్నాము అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి గుడ్డు సున్నా ఇచ్చి మూలకు పడేసిర్రు కాషాయ పార్టీ బీజేపీ కి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, నుదుటి సింధూరం లాగ ఢిల్లీ కాషాయ రంగు ను నుదుటి కి అద్దుకుంది. రాబోయే ఎమ్మెల్సీ , స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ని బొంద పెట్టి బీజేపీ కి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, బీజేపీ నాయకులు బాణాల స్వామి, ఆలకుంట మల్లేష్, మాడ ప్రభాకర్ రెడ్డి, బాలసాని సత్యం,తమ్మనవేణి మల్లేష్,, కొండయ్య, గంగారం, తోటపల్లి సతీష్, కుమార్, మీడివేల్లి అంజి,రంగు సాయి, ఆకుల హరీష్,కొల్లూరి లక్ష్మణ్, రాము గౌడ్, గద్దల మహేష్, కందుల సత్తయ్య, తీగుట్ల నవీన్ తదితరులు పాల్గున్నారు.

## తెలంగాణ కన్జ్యూమర్ ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా బెందే నాగభూషణం గౌడ్ ఎన్నిక...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 09. గోదావరిఖనిలో జరిగిన ప్రత్యేక సమావేశంలో తెలంగాణ కన్జ్యూమర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అంబు రాథోడ్ ఆదేశాల మేరకు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా బెందే నాగభూషణం గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేణుగోపాల్ హాజరై నాగభూషణం గౌడ్ ను ప్రతిపాదించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు సరస్వతి , రవిచంద్ర , మేకల తిరుపతి వర్కింగ్ ప్రెసిడెంట్ గాను, రాజయ్య ప్రధాన కార్యదర్శి



సంపత్ కార్యదర్శి గా, శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు గాను పెద్దపల్లి జిల్లా కమిటీ వేశారు. జిల్లా అధ్యక్షునిగా కావడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రాథోడ్ సార్ కు రాష్ట్ర నాయకుల కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రజలలో ప్రశ్నించే తత్వం ఉండాలని,ఏ వస్తువు ఉన్న బిల్లు తీసుకోవాలని కన్జ్యూమర్ కు అన్యాయం జరిగితే మేము బాసట గా ఉంటామని, కన్జ్యూమర్ ఫోరంను సంపాదించాలని జిల్లా అధ్యక్షుడు నాగభూషణం గౌడ్ అన్నారు.

## : కిలాడి లేడీలు- నకిలీ స్క్రీన్ షాట్ తో మోసం. కిలాడి లేడీ లు మోసం



సింగనమల(జనం రిపోర్టర్ ):మండల కేంద్రంలో కెనరా బ్యాంక్ ముందర జి జి టెక్స్టైల్స్ దుకాణంలో ఆదివారం ముగ్గురు కిలాడీ లేడీలు పాత స్క్రీన్ షాట్ చూపించి దుకాణం యజమానిని మోసం చేశారు. యజమాని హుస్సేన్ సాబ్ వివరాల మేరకు సాయంత్రం 5-45 నిమిషములకు ముగ్గురు మహిళలు అంగడికి వద్దకు వచ్చి చీరలు. డ్రెస్సులు మొత్తం 6200 రూపాయల బట్టలు తీసుకొని వారి ఫోను ద్వారా స్కాన్ చేసి డబ్బులు పంపినట్లు తనకు చూపించి. వేగంగా వారు వచ్చిన కారులో బట్టలు తీసుకొని వెళ్ళిపోయినారు అయితే ఎంతసేపటికి డబ్బులు తమ ఖాతాకు జమకాక పోవడంతో ఫోన్ పే పరిశీలించడంతో వారు అసలు డబ్బులు పంపలేదని తెలుసుకొని వారికోసం వెతకగా అప్పటికే వారు వెళ్లిపోయినట్లు తెలిపారు. అయితే కొసమెరుపు తనకు మహిళలు గతంలో డబ్బులు చెల్లించిన స్క్రీన్ షాట్ ను చూపించి మోసం చేసినట్లు దుకాణం యజమాని హుస్సేన్ సాబ్ అన్నారు.

## 4వ విజయం సాధించిన రాజు టీం



మడకశిర జనం రిపోర్టర్:-మడకశిర నగర పంచాయతీలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందిలి చాకలి కుంటలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో ఫైనల్స్ లో రాజు టీం మరియు నితిన్ టీం తలపడ్డాయి మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాజు టీం 8 ఓవర్లలో 86 పరుగులు చేశారు అదేవిధంగా నితిన్ టీం 8 ఓవర్లకి 69 పరుగులు మాత్రమే చేయడం జరిగింది అందులో నాగార్జున 38 పరుగులు చెయ్యగా 4 సిక్సులు 2 పోర్లు తో చెలరేగినాడు అదేవిధంగా 18 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన రాజు ఫ్రెండ్స్ 11 టీం అదేవిధంగా విన్నర్స్ టీమ్ కు 5000 రూ నగదు తో పాటు ట్రోఫీ అదేవిధంగా రన్నర్ టీం కు 3000 రూ తో పాటు ట్రోఫీని అందజేసినట్లు టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర రియల్ ఎస్టేట్ కుమార్ , పత్రిక విలేకర్ రాజు మ్యాచ్ కార్యనిర్వాహకులు ఈశ్వర్ రాజ్ కుమార్ అంబ్రిష్ మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర మన్యం బంద్ జయప్రదం చేయండి.. గిరిజన సంఘం..

డుంబ్రిగుడ): 11, 12న, 48 గంటల రాష్ట్ర మన్యం బంద్ జయప్రదం చేయాలని ఆదివాసీల గిరిజన సంఘం, ప్రజాసంఘాల ఐక్యవేదిక, అఖిలపక్ష పార్టీలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆదివాసి గిరిజన సంఘమా ఆధ్వర్యంలో ఆదివారం అఖిలపక్ష, ప్రజా సంఘాలు పిలుపుపై 1/70 చట్టం పరిరక్షణకు పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ , సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోతురాజులు మాట్లాడుతూ రాజ్యాంగ పదవిలో ఉన్న రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల ఆయన పాత్రుడు 1/70 చట్ట సవరణ వాక్యాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 11, 12 తేదీల్లో 48 గంటల పాటు జరిగే రాష్ట్ర మన్యం బందులో ఆదివాసి ఉద్యోగ, మేధవులు, యువతి, యువకులు ఉద్యోగ ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రజా ప్రతినిధులు పాల్గొవాలని పిలుపునిచ్చారు.

## వేసవి ఎండ తీవ్రతలో దాహార్తి తీర్చేందుకు లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ 100 రోజుల చలివేంద్రం ఏర్పాటు కొలిశెట్టి తాతాజీ.

అమలాపురర్():అనేక వేలమందికి రక్తం ఇప్పించడం, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, అనాథులకు నిత్యావసర వస్తువులు ఇవ్వడమే కాకుండా చలివేంద్రం కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ 2025 లో ఎక్కువగా ఎండ వేడిమి ఉండే అవకాశం ఉన్నందున ఫిబ్రవరి 19 నుండి 31 మే 2025 వరకు 100 రోజుల పాటు చలివేంద్రం నిర్వహించి ఎండ , ఉక్కపోత వలన వాడ దెబ్బకు ఎవరు ఇబ్బంది పడకూడదని డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రధాన కూడలి అయిన గడియార స్తంభం సెంటర్, బస్టాండ్ దగ్గర లో గల కలశం సెంటర్, కలెక్టర్ కార్యాలయం ఎదురుగా మూడు సెంటర్లో ఏర్పాటు చేసి బాటసారులు దాహం తీర్చాలని ఉద్దేశ్యంతో ఏర్పాటు చేస్తున్నాము అని లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ ఫౌండేషన్ ఫౌండర్ అధ్యక్షుడు కొలిశెట్టి తాతాజీ అన్నారు. ఈ చలివేంద్రంనకు దాతలు ముందుకు వస్తే మరో మూడు సెంటర్లో నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాము అని కొలిశెట్టి తాతాజీ తెలియజేశారు.

## విశాఖ వేదిక గా అంతర్జాతీయ కరాటే పోటీలు...!

### హీరో సుమన్ చేతుల మీదుగా గంట్ల శ్రీను బాబు కి చిరు సత్కారం...!

### టోర్నీ లో పాల్గొన్న 1200 మంది క్రీడాకారులు...!

### విజేతలు కు ట్రోఫీలు మెడల్స్ సర్టిఫికెట్లు...!

### ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటుడు సుమన్...!

విశాఖపట్నం,అక్కయ్యపాలెం(:విశాఖ పోర్టు స్టేడియం వేదికగా ఈనెల 6 నుంచి నిర్వహిస్తున్న రెండో అంతర్జాతీయ కరాటే పోటీలు ఆదివారంతో ముగిశాయి.. ఈ పోటీల్లో దేశ,విదేశాలకు చెందిన 1200 మంది క్రీడాకారులు పాల్గొని తమ సత్తా చాటారు. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటుడు సుమన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ విశాఖలో రెండోసారి కూడా అంతర్జాతీయ కరాటే పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిలిచిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున క్రీడా పోటీలు నిర్వహించడం ఆశామాసి వ్యవహారం కాదన్నారు. పోటీల్లో పాల్గొన్న వారందరూ విజేతలు అని, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ చక్కని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించినట్లు సుమన్ కొనియాడారు. గౌరవ అతిథి గా హాజరైన సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ అంతర్జాతీయ కరాటే పోటీలు నిర్వహించడం వల్ల విశాఖ పేరు ప్రతిష్టలు మరింతగా ఇనుమడిస్తాయన్నారు. ఇప్పటికే ప్రపంచ స్థాయిలో అత్యున్నతమైన నగరంగా విశాఖ గుర్తింపు పొందిందని,సభలు,సమావేశాలతో పాటు క్రీడలు కు కూడా ఆ స్థాయి లో ఆతిథ్యం ఇవ్వడం వల్ల ఈ నగరం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. హై పవర్ కప్ టోర్నీ పేరిట నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలు అందరికీ అతిథులు చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, మెడల్స్ అందజేశారు. పోటీలు నిర్వహకులు ఎస్. పి. ఎం డి.నాయుడు వారి బృందం భారీ ఏర్పాట్లు చేసింది. దేశ విదేశాల క్రీడాకారులు, కోచ్ లు నాయుడును అభినందించారు. ప్రముఖ రిఫరీ వి. రవీంద్ర కుమార్, ఆర్గనైజర్లు ఎస్. కిషోర్ కుమార్, కె. హేమంత్, ఎం. సుందరం, ఎస్. వంశీ కృష్ణ గోపితో పాటు పలువురు క్రీడాకారులు ఇలా అంతా కలిసి వేలాది మంది పాల్గొన్నారు.

## వైభవంగా అడవిరాజుల బాబు పండుగ..

రావికమతం (: మండలం లో దొండపూడి శివారు జెడ్.బెన్నంవరం గ్రామానికి వెళ్ళే దారిలో గల నువ్వుల మెట్ట మీద కొలువుదీరిన శ్రీ అడవిరాజుల బాబు పండుగ వైభవంగా నిర్వహించారు. దొండపూడి గ్రామంనుంచి ఆలయ ధర్మకర్త చందక రాజుబాబు ఇంటి వద్ద నుంచి అడవిరాజుల బాబు చిత్ర పఠంతో ఊరేగింపు ప్రారంభించి గ్రామ పురవీధుల్లో తీన్ మార్ డాన్సులు తో ,చిత్ర విచిత్ర వేషాలు తో ఊరేగింపుగా భక్తులు తో ఆలయం వద్దకు చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. తదనంతరం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ గా తరలివచ్చి స్వామి వారి ని దర్శించుకున్ని స్వామి వారి ప్రసాధం స్వీకరించారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## దేశంలో అత్యంత ప్రజాదరణ గల పార్టీ బీజేపీ...! రాష్ట్ర బీజేపీ చీఫ్ పురంధేశ్వరి...!

విశాఖపట్నం,తూర్పు, :దేశంలో అత్యంత ప్రజాదరణ కల పార్టీ బిజెపి అని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని లాసన్స్ బే కాలని నగర్ బీజేపీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో పలువురు నాయకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ దేశంలో సార్వత్రిక ఎన్నికలు పూర్తయిన తరువాత జరిగిన హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తమను గెలిపించి బీజేపీ పట్ల ఆదరణ చూపిస్తున్నా రన్నారు. ఈ తరుణంలో తమ పార్టీలోకి వచ్చి ప్రజా సేవ చేస్తా మనే వారిని ప్రోత్సహిస్తా మన్నారు. రాష్ట్రంలో గత వైసిపి పాలకులు ఆర్థికంగా విధ్వంసం సృష్టించారని ఆమె విమర్శించారు. ప్రస్తుతం కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీయే ఆధ్వర్యంలో డబుల్ ఇంజిన్ సర్కార్లు ఉండటం వల్ల ప్రగతి సాధ్య మవుతోం దన్నారు. రాష్ట్రానికి జీవధార అయిన పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్లో 12500 కోట్ల రూపాయలు కేటాయించి ప్రాజెక్టు త్వరిత గతిన పూర్తయ్యేట్లు కృషి చేస్తున్నా మన్నారు. నాణ్యత లేని పాత డయాఫ్రమ్ వాల్ స్థానంలో నాణ్యత గల నూతన డయాఫ్రమ్ వాల్ నిర్మాణం కోసం 950 కోట్ల రూపాయలు విడుదల చేశారన్నారు. అమరావతి నిర్మాణం కోసం ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నుంచి 15000 కోట్లు రూపాయాలు ఋణం మంజూరు చేయించా మన్నారు. దీనికి అదనంగా మరో 10000 కోట్ల రూపాయలు కూడా ఋణం ఇప్పించా మన్నారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో వ్యవసాయం, మహిళా సాధికారత, చిన్న మధ్య తరహా పరిశ్రమల కోసం భారీగా నిధులు కేటాయించా రన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను లాభాల లోనికి తీసుకు వచ్చేందుకు 11440 కోట్ల రూపాయల ప్యాకేజీని ఉక్కు మాత్రి హెచ్.డి.కుమార స్వామి ప్రకటించా రన్నారు. విశాఖ రైల్వే జోన్ పనులు శీఘ్ర గతిన జరుగుతున్నా యన్నారు. ఎక్కువ ఆదాయం వస్తున్న కెకె లైన్ను రాయఘడ డివిజన్లో కాకుండా విశాఖ డివిజన్లోనే ఉంచాలని రైల్వే మంత్రి అశ్వనీ కుమార్ వైష్ణవ్ ను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో వాసుపల్లి సంతోష్ ఆధ్వర్యంలో పలువురు మత్స్యకర నాయకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు, బీజేపీ సీనియర్ నాయకులు సాగి విశ్వనాథ రాజు, బీజేపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు పరశు రామ రాజు, బీజేపీ మైనారిటీ నాయకుడు గౌస్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

